# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శుక్రవారం, 08 - ఆగష్టు - 2025 సంపుటి : 16 సంచిక : 10 పేజీలు 08 వెల : 6/-




## సుంకాలకు బెదరం

**న్యూఢిల్లీ:** భారతదేశం ప్రయోజనాలు, భారతీయ రైతుల ప్రయోజనాలకే తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని అందుకు ఎంత మూల్యం చెల్లించడానికైనా వెనుకాడబోమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు కొనసాగిస్తున్నందుకు భారత్‌పై 50శాతం సుంకాలను వి ధించిన ట్రంప్ ఇదే మా సమాధానం అని ప్రధాని వెల్లడించారు. ఎం.ఎస్. స్వామినాథన్ శతాబ్ది ఉత్సవాలో బాగంగా ఓ అంతర్జాతీయ సమావేశంలో ప్రధాని ప్రసంగించా రు. భారతీయ రైతులకు అండగా నిలుస్తూ నే, అమెరికా విధించిన సుంకాల భారాన్ని ఎదుర్కొంటామని మోది అన్నారు. మాకు మా రైతుల ప్రయోజనాలే ముఖ్యం అన్నారు. భారతీయ రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలపై రాజీ పడే ప్రసక్తే లేదని నరేంద్ర మోదీ విస్పష్టమైన ప్రకటన చేశారు. ఈ వైఖరి వల్ల భారీ మూల్యం చెల్లించాల్సివస్తుందని తనకు వ్యక్తిగతంగా తెలుసునని అందుకు తాను, భారతదేశం కూడా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. భారతీయ వస్తువులపై ట్రంప్ అదనంగా 25 శాతం సుంకం విధించిన తర్వాత మొత్తం సుంకాలు 50 శాతం చేరిన నేపథ్యంలో నరేంద్రమోదీ స్వరంలో ధిక్కారం సుస్పష్టమైంది. అమెరికా ఏ దేశం పైనా ఇంత అత్యధికంగా సుంకాలు విధించలేదు. రష్యా నుంచి చమురు, సైనిక సామగ్రి కొనుగోలులో అమెరికా ఆంక్షలకు కట్టుబడి ఉ ండేందుకు భారతదేశం స్పష్టంగా నిరాకరించడంతో శిక్షగా ట్రంప్ ప్రత్యక్ష చర్యకు పూనుకొన్నారని తేటతెల్లం అయింది. దీని వల్ల భారత- అమెరికా మధ్య వ్యూహాత్మక సంబంధాలను దెబ్బతినడం ఖాయం అని భావిస్తున్నారు. భారతదేశాన్ని అత్యంత మిత్రదేశం అని పిలుస్తూనే, ట్రంప్ కొన్నిరోజులక్రితం రష్యాతో సంబంధాలు కొనసాగిస్తే చర్య తప్పదని హెచ్చరించారు. మొదట 25 శాతం మేరకు సుంకాలు వడ్డిస్తూ, గత బుధవారం మరో 25 శాతం సుంకాలను పెంచనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. డోనాల్డ్ ట్రంప్ చర్యను తీవ్రంగా గర్హిస్తూ, ఇది అన్యాయం, అసమంజసం అని భారత ప్రభుత్వం అభివర్ణించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ప్రకటించింది. రష్యన్ చమురు దిగుమతుల విషయంలో అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూనే ఆ దేశంతో యురేనియం, హెక్సాఫ్లోరైడ్ పల్లాడియం, ఎరువులను కొనుగోలు చేయడం విశేషం.

### ప్రత్యేకంగా మేం జైల్లో పెట్టక్కర్లేదు

## ఎర్రవెల్లే కేసీఆర్‌కు చర్లపల్లి

- ముల్తాఖత్‌కు వెళ్లినట్టే నేతలు ఫాంహౌజ్‌కు వెళ్లొస్తున్నారు
- కేసీఆర్ ఆరోగ్య రహస్యం తెలీదు
- కొడంగల్‌లో 15 వేల ఓట్లు తీసేయడంతో ఓడిపోయా
- బీసీ రిజర్వేషన్లపై ప్రధాని అపాయింట్‌మెంట్ కోరినా ఇవ్వలేదు
- '42 శాతం'పై త్వరలో బీసీ సంఘాలు, భాగస్వాములతో భేటీ
- స్థానిక ఎన్నికలు ఆపడం వల్ల రాష్ట్రానికే నష్టం
- ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో సీఎం రేవంత్‌రెడ్డి



న్యూఢిల్లీ : "మాజీ సీఎం కేసీఆర్‌కి ఎర్రవెల్లి ఫాంహౌస్‌నే చర్లపల్లి జైలుగా మార్చేశారు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్టిలో పాల్గొన్న ఆయన, బీఆర్ఎస్ అధినేత ఆరోగ్యంపై అనేక ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ఆయన్ని ప్రత్యేకంగా జైలులో పెట్టాల్సిన అవసరం లేదు. జైలు బయట పోలీసులు ఎలా ఉంటారో, ఎర్రవెల్లి ఫాంహౌస్ బయట కూడా పోలీసులు అలాగే కాపలా కాస్తున్నారు. నేతలు ములాఖత్‌కు వెళ్లినట్లు ఫాంహౌస్‌కు వెళ్లి కలుస్తున్నారన్నారు. కేసీఆర్ ఆరోగ్యంపై ప్రశ్నించిన సీఎం రేవంత్, "ఆయన ఆసుపత్రిలో ఉన్నారని తెలిసి మా నేతల్ని వెళ్లమన్నా, బీఆర్ఎస్ నేతలు అనుమతించలేదన్నారు. ఆయన ఆరోగ్య రహస్యం ఏమిటో ఇప్పటికీ తెలియదు" అని వ్యాఖ్యానించారు.

### ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు

బీసీ రిజర్వేషన్లపై ప్రధాని నరేంద్ర మోదీ అపాయింట్‌మెంట్ అడిగినా ఇవ్వలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. "ఈ విషయం హెూంశాఖకు సంబంధించదనికే అమిత్ షా అపాయింట్‌మెంట్ కోరలేదు" అని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై విమర్శలు గుప్పించిన సీఎం, "చెట్టుకింద లీడర్‌లా మాట్లాడుతున్నారు. ముస్లింలు ఈ దేశ పౌరులే కాదా? రిజర్వేషన్ల బిల్లులో మతపరమైన అంశాలేమీ లేవు. 42 శాతం ఎన్‌బ్లాక్ రిజర్వేషన్లకే మా డిమాండ్" అని స్పష్టం చేశారు. "ముస్లింలు సీఎం కావొద్దని మాట్లాడటం అత్యంత ప్రమాదకరం. చర్చకు సిద్ధం. మీరు తేదీ, సమయం, వేదిక చెప్పండి" అంటూ కిషన్ రెడ్డికి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ నేతలు నైతికత గురించి మాట్లాడటం అర్హతలేనిదని ఎద్దేవా చేసిన సీఎం రేవంత్, "వాళ్లు చేసిన పాపాలకు నైతికతే ఆత్మహత్య చేసుకుంటుంది" అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బీహార్ ఎన్నికలతో పాటు జరుగుతుందని అంచనా వేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై త్వరలో బీసీ సంఘాలతో సమావేశమవుతామని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలు జరగకపోవడం వల్ల కేంద్ర నిధులు రాకుండా పోయాయన్నారు.

మిగతా 8లో..



### మళ్లీ దద్దరిల్లిన

## పార్లమెంట్

న్యూఢిల్లీ : బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్), అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాదుడుపై పార్లమెంట్ దద్దరిల్లింది. పార్లమెంట్ లోపల, బయట ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి. దీంతో పార్లమెంట్ ఉభయ సభలు వాయిదాల పర్వం తొక్కాయి. లోక్‌సభలో ప్రతిపక్షాల ఆందోళన నడుమ మణిపూర్‌కు సంబంధించిన రెండు బడ్జెట్ బిల్లులను ఎటువంటి చర్చ లేకుండానే మూజువాణి ఓటుతో ఆమోదించారు. అలాగే రాజ్యసభలో కోస్టల్ షిప్పింగ్ బిల్లును ఆమోదించారు. గురువారం లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించేందుకు ప్రయత్నించారు. ప్రతిపక్ష ఎంపీలు వెల్‌లోకి దూసుకెళ్లి, ప్లకార్డులు పట్టుకుని ఎస్ఐఆర్‌పై చర్చించాలని నినాదాల హొరెత్తించారు. దీంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. వెంటనే సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన సభలో కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది.

## త్వరలో వస్తాం.. అందరి లెక్కలు తేలుస్తాం

- ఐఎఎస్‌లు రాజకీయాలు మాట్లాడవద్దు
- పదేళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని అబద్ధాలు ఎలా చెబుతారు?
- బిసి రిజర్వేషన్లపై ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్
- రేవంత్ రెడ్డిది అంతా డ్రామా
- సిఎంకుకెసిఆర్ ఫోబియా పట్టుకుంది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కరీంగనర్‌లో శుక్రవారం జరగాల్సిన బిఆర్ఎస్ బిసి గర్జన సభ వాయిదా పడింది. ఈ నెల 14న కరీంనగర్‌లో బిఆర్ఎస్ బిసి గర్జన సభ నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ చెప్పిందని,బిసిలకు లక్ష కోట్లు బడ్జెట్ పెడతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. బిసి రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ ఢిల్లీలో మూడు రోజులుగా డ్రామా చేస్తుందని విమర్శించారు. జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నాకు సోనియాగాంధీ,రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,మల్లిఖార్జున ఖర్గే ఎందుకు రాలేదని ప్రశ్నించారు.ఢిల్లీలో ఇండియా కూటమి మొత్తం ధర్నాకు వస్తుందని చెప్పారని, కానీ రాహుల్ గాంధీ కూడా వెళ్లలేదని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో గురువారం బిఆర్ఎస్ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్‌లతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, హడావుడిగా కులగణన చేశారని, తొందరపాటుతో ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చిందని అన్నారు. ఏదో జరిగినట్లు సంబురాలు చేసుకున్నారని విమర్శించారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకపోతే బిసిల సత్తా ప్రభుత్వానికి చూపుతామని హెచ్చరించారు. మధుసూదనాచారి మాట్లాడుతూ, కొండంత రాగం తీసి ఏదో పాట పాడినట్లు కాంగ్రెస్ తీరు ఉందని విమర్శించారు. అసెంబ్లీలో, శాసనమండలిలో బిసి బిల్లు చర్చకు వచ్చినప్పుడు తాము నిరభ్యంతరంగా మద్దతు తెలిపామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను ఏ విధంగా 9వ షెడ్యూల్‌లో చేర్చారో అలాగే తెలంగాణలో చేయాలని తాము చెప్పామని అన్నారు. ప్రభుత్వం తరపున ఢిల్లీకి వెళ్తున్నామని తలసాని శ్రీనివాస్ యాదవ్‌కుగానీ, తనకు గానీ చెప్పారా..? అని ప్రశ్నించారు. తమను ఢిల్లీకి తీసుకువెళ్తే వాళ్ళ మోసం బయటపడుతుందని అఖిలపక్షాన్ని తీసుకువెళ్ళలేదని ఆరోపించారు. మోదీని దించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేస్తామని బిసి రిజర్వేషన్ల ధర్నాలో రేవంత్ రెడ్డి అన్నారని మండిపడ్డారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తమిళనాడు సిఎంగా జయలలిత ప్రధానమంత్రిని,అన్ని పార్టీలను ఒప్పించి రిజర్వేషన్లు సాధించారని అన్నారు. ప్రభుత్వం గవర్నర్‌కు పంపిన ఆర్డినెన్స్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే ఉన్నాయని చెప్పారు. విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఆర్డినెన్స్‌లో ఎందుకు పంపలేదని అడిగారు. బిసిలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు. మిగిలిన మూడు మంత్రి పదవులను బిసిలకు ఇవ్వాలని, రెవిన్యూ, హెూంశాఖ బిసిలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.



## ఒకే నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు

- ఐదు నెలల్లో కొత్తగా కోటి ఓట్లు నమోదు
- న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలి
- ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

న్యూఢిల్లీ : "ఒకే నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు. ఐదు నెలల వ్యవధిలోనే కొత్తగా కోటి ఓట్లు నమోదు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన నేరం. ఎన్నికల సంఘంతో కలిసి బీజేపీ భారీ నేరపూరిత మోసం చేసింది. బీజేపీతో ఎన్నికల కమిషన్ కుమ్మక్కై వారికి సహాయం చేస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో మనం ఎంతో ఇష్టపడే ప్రజాస్వామ్యం ఉనికిలో లేదు. తక్షణం ఈ విషయంలో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలి" అని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. తాము సేకరించిన ఆధారాల వంటివి దేశవ్యాప్తంగా ఉన్నాయని, అలాంటి ఆధారాలను నాశనం చేయడంలో ఎన్నికల సంఘం బిజీగా ఉందని ఘాటుగా విమర్శించారు. గురువారంనాడిక్కడ ఏఐసీసీ ప్రధాన కార్యా లయం (ఇందిరా భవన్)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గత ఎన్నికల్లో జరిగిన అవకతవకలు, ఓట్ల దొంగతనం జరిగిన తీరుతెన్నులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. "అనేక రాష్ట్రాల ఓటర్ల జాబితాలో నకిలీ వ్యక్తుల పేర్లు ఉ న్నాయి. ఎగ్జిట్ పోల్స్, ఒపీనియన్ పోల్స్‌కు వ్యతిరేకంగా ఎన్నికల ఫలితాలు వస్తున్నాయి. హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ఫలితాలు మా అనుమానాలకు బలం చేకూర్చాయి" అని రాహుల్‌గాంధీ స్పష్టంచేశారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని అన్నారు. "మహారాష్ట్ర ఎన్నికల్లో 40 లక్షల ఓట్లు రహస్యంగా జోడించారు. ఐదేండ్లలో నమోదైన వారి కంటే, ఐదు నెలల్లో నమోదైన ఓటర్లే ఎక్కువగా ఉన్నారు. 2024 లోక్‌సభ, 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య సమయంలో కోటి మంది ఓటర్లు నమోదయ్యారు. దీనికి సంబంధించిన ఓటర్ల జాబితాను మాకు ఇచ్చేందుకు ఎన్నికల సంఘం నిరాకరించింది" అని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ సందర్భంగా గణాంకాలతో సహా వివరించారు.

మిగతా 8లో..

## ఆర్‌టిసిలో 3038 పోస్టులు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో 3,038 పోస్టుల భర్తీకి కసరత్తు మొదలయ్యిందని ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తెలిపారు. ఈ పోస్టుల భర్తీకి ప్రభుత్వ నియామక బోర్డుల ద్వారా త్వరలోనే నోటిఫికేషన్ వస్తుందని ఆయన గురువారం ఎక్స్ వేదికగా తెలిపారు. నియామకాల ప్రక్రియ పూర్తిగా మెరిట్ ఆధారంగానే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆర్‌టిసి ఉద్యోగాలు ఇప్పిస్తామని కొందరు వ్యక్తులు నిరుద్యోగులను మోసం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాంటి వారిని నమ్మొద్దని సజ్జనార్ నిరుద్యోగులను అప్రమత్తం చేశారు. ప్రభుత్వ అనుమతి మేరకే సంస్థలో పోస్టుల భర్తీకి కసరత్తు జరుగుతోందని, అడ్డదారుల్లో ఎవరికీ ఉద్యోగాలు రావని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలకు గురిచేసి డబ్బులు వసూలు చేసే దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఆర్‌టిసిలో ఉ ద్యోగాల పేరుతో ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే వెంటనే యాజమాన్యం దృష్టికి తేవాలని, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

శుక్రవారం,
08-08-2025



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అవసరమైతే తప్ప ఇళ్లల్లో నుంచి బయటకు రావద్దు
- చేపల వేట, ఈత సరదా కోసం చెరువులు, కాల్వలు, కుంటలు, జలాశయాల వద్దకు వెళ్లకూడదు
- కంట్రోల్ రూమ్ 08462 - 220183 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలి : కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శ్రీరాంసాగర్ పరీవాహక ప్రాంతంతో పాటు నదులు, వాగుల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ప్రజలకు సూచించారు. అవసరం అయితే తప్ప ఇళ్ల బయటకు ఎవరూ రాకూడదని హితవు పలికారు. చేపల వేట, ఈత సరదా కోసం చెరువులు, కాల్వలు, కుంటలు, ఇతర జలాశయాల వద్దకు వెళ్లకూడదని సూచించారు. ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ, తక్షణ పర్యవేక్షణ చేపట్టాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించామని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా ప్రమాదం ఎదురైనా, లేక అత్యవసర పరిస్థితులు ఏర్పడి సహాయక చర్యలు అవసరమైన పక్షంలో కలెక్టరేట్ లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08462 - 220183 కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని సూచించారు.

## "స్వతంత్ర ఉద్యమంలో అహింసా ఉద్యమానికి నాంది పలికింది చేనేత రంగమే"

- గత ప్రభుత్వం హయాంలో బతుకమ్మ చీరల పంపిణీలో దోపిడీకి తెరలేపి చేనేత కార్మికులకు మొండి చేయి
- చేనేత రంగానికి ప్రభుత్వం చేయూతనివ్వాలి
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి అహింసా ఉద్యమానికి నాంది పలికింది చేనేత రంగమే నని, కుల వృత్తులలో భాగమైన చేనేతరంగానికి ప్రభుత్వం చేయూతనివ్వాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతు నరాలను పోగులుగా చేసి, తమ రక్తాన్ని రంగులగా అద్ది, గుండెలను కండలుగా మార్చి, చెమట చుక్కల్ని చీరలుగా మలచి, పేగులను వస్త్రాలుగా అందించి మనిషికి నాగరికతను అందించిన ఘనత చేనేత కార్మికులదే అన్నారు. భారత స్వతంత్ర ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి అహింసా ఉద్యమానికి నాంది పలికింది చేనేత రంగమే అన్నారు. ఆనాడు విదేశీ వస్త్రాల బహిష్కరించాలనే లక్ష్యంతో స్వదేశీ ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో కీలక పాత్ర వహించరాని అన్నారు. 1905 ఆగస్టు 7న విదేశీ వస్తువుల బహిష్కరణలో కీలకపాత్ర పోషించిన రోజును జాతీయ చేనేత దినంగా ప్రకటించాలన్న మన తెలంగాణ బిడ్డ రాహుల్ ఆనంద భాస్కర్ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం మోదీ నాయకత్వంలో 2015లో అధికారికంగా జాతీయ చేనేత దినోత్సవం ఆగస్టు 7గా ప్రకటించడం చేనేత రంగానికి దక్కిన గౌరవం అన్నారు. కేంద్రప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం కింద వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తూ, రుణాలు అందిస్తూ చేతి వృత్తుల వారిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నప్పటికీ చేనేత కార్మికుల వలసలు మాత్రం ఆగడం లేదు.. వారి బతుకులు మారడం లేదని అన్నారు. అగ్గిపెట్టెలో సరిపెట్టే పట్టుచీరలు నేసిన ఘనత మన నేతన్నలదని, అలాంటి నేతన్నలు ఈరోజు అన్నమో రామచంద్రా అంటూ బతుకు జీవనం కోసం గుజరాత్, మహారాష్ట్ర లకు వలసలు వెళ్లాల్సిన దుస్థితి ఆగడం లేదన్నారు. నేడు చేనేత కార్మికులు బీడీ కార్మికులుగా మారుతున్న దుస్థితిని మనం చూస్తున్నాం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో బతుకమ్మ చీరల పంపిణీలో దోపిడీకి తెరలేపి మన చేనేత కార్మికులకు మొండి చేయి చూపెట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ చేనేత కార్మికుల బతుకు జీవనం మాత్రం మారడం లేదని, దీనికి కారణం వారికి ప్రభుత్వం చేయూతను అందించడంలో విఫలం చెందుతుందన్నారు. వడ్డీ లేని రుణాలు లేవని, రుణమాఫీ లేదని, చేనేత యంత్రాలకు సబ్సిడీ ఇవ్వడం లేదని, చివరికి చేనేత కార్మికులు నూలు పోగులతో ఉరేసుకోవాల్సిన దుస్థితి నేడు తెలంగాణలో ఉందని మండిపడ్డారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూతనిస్తూ వారికి ఉపాధి కల్పిస్తూ వారికి అండగా నిలవాలని డిమాండ్ చేసారు. అనంతరం చేనేత కార్మికులను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు స్వామి యాదవ్, గిరిబాబు, చేనేత సాకార సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, సత్యపాల్, ప్రసాద్, విజయలక్ష్మి, బిజెపి నాయకులు కిషోర్, నాగరాజు, బొట్టు వెంకటేష్, పల్నాటి కార్తీక్, వేరేందర్, రవి, లక్ష్మణ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## గోవాలో జరుగుతున్న జాతీయ ఓబీసీ మహాసభలో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసిన రోజు "మండల్ డే" సందర్భంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 7న నిర్వహించే జాతీయ మహాసభలను ఈ ఏడాది గోవా రాష్ట్ర రాజధాని పనాజీలో చాలా పెద్దగా నిర్వహించారు. ఈ జాతీయ మహాసభలో నిజామాబాద్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున దాదాపు 50 మంది బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరాల సుధాకర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై గళం విప్పాల్సినది ఇదే సరైనా సమయం అన్నారు. ఇప్పుడు మన హక్కుల కోసం పోరాడక పోతే రాబోవు తరాలకు మనం అన్యాయం చేసిన వారిమి అవుతామన్నారు. కులగణనను కేంద్రం వెంటనే ప్రారంభించి అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్ల కొరకు చేసిన ఆర్డినెన్స్ ను ఆమోదించాలని డిమాండ్ చేసారు. జాతీయ ఓబీసీ మహాసభల్లో క్రమం తప్పకుండా గతం నుంచి పాల్గొనడం గర్వంగా ఉందని జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీల రాజ్యాధికారం సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, ఆకుల ప్రసాద్, మాడవేడి వినోద్, నారాయణరెడ్డి పటేల్, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, శ్రీలత,, చంద్రకాంత్, బగ్గలిఅజయ్, బసవరాజు, పల్లికొండ అన్నయ్య, కోడూరు స్వామి, మహేష్, నర్సయ్య, నాగరాజ్, గోవర్ధన్, శ్రీనివాస్, జయ, అపర్ణ, బాబు, శేఖర్, గణేష్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## "మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి"

- ప్రధానోపాధ్యాయులను ఆదేశించిన కలెక్టర్
- ఎఫ్.ఆర్.ఎస్ విధానం అమలును ఎందుకు పర్యవేక్షించడం లేదని ఎం ఈ ఓ పై ఆగ్రహం
- డొంకేశ్వర్ జడ్.పి.హెచ్.ఎస్, ప్రైమరీ స్కూల్లను సందర్శించిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డొంకేశ్వర్





విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. గురువారం ఆయన డొంకేశ్వర్ లోని జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలను సందర్శించ మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, సాబేర బేగంలను ఆదేశించారు. విద్యార్థులు ముఖ హాజరు నమోదును పరిశీలించగా, పలువురు విద్యార్థులు హాజరును ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయకపోవడాన్ని గమనించారు. ఎం.ఈ.ఓ రామకృష్ణను ఫోన్ ద్వారా ఈ విషయమై కలెక్టర్ ప్రశ్నించారు. ఎఫ్.ఆర్.ఎస్ విధానం అమలును ఎందుకు పర్యవేక్షించడం లేదని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏదైనా సాంకేతిక ఇబ్బంది ఉంటే సంబంధిత విభాగం వారిని సంప్రదించి పరిష్కరించుకోవాలని, బహుళ ప్రయోజనాలను ఆశిస్తూ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ హాజరు విధానం నూటికి నూరు శాతం అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మన ఊరు - మన బడి కింద నూతనంగా నిర్మించిన తరగతి గదుల గోడలపై పెయింటింగ్స్ వేయించాలని సూచించారు. ఇంకనూ ఏమైనా సదుపాయాలు అవసరం ఉంటే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు అందుబాటులో ఉన్న క్రీడా పరికరాల గురించి ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సహకార సంఘం ఎరువుల సేల్ పాయింట్ ను సందర్శించి, అందుబాటులో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని, మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై స్థానిక అధికారులతో సమీక్ష జరిపారు.

## మరణించిన విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి

### ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / డిచ్పల్లి



డిచపల్లి లోని తెలంగాణ యూనివర్సిటీ ప్రధాన క్యాంపస్ లో గత నాలుగు రోజుల క్రితం సౌత్ క్యాంపస్ లో ఆత్మహత్య చేసుకుని మరణించిన విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రొఫెసర్ యాదిగిరిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ నాయకులు సంజయ్ మాట్లాడుతూ చనిపోయిన విద్యార్థిని కుటుంబానికి రూ. 20 లక్షలు ఇవ్వాలని, సౌత్ క్యాంపస్ లో అత్యవసరంగా ఒక కొత్త అంబులెన్సు సమకూర్చాలని, గర్ల్స్ హాస్టల్, బాయ్స్ హాస్టల్ ల కేర్ టేకర్లకు సౌత్ క్యాంపస్ లో ఉన్న గెస్ట్ హౌస్ లో శాశ్వత నివాసం ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ యూనివర్సిటీ కన్వీనర్ సంజయ్ మాట్లాడుతూ ఒక సంవత్సరం నుంచి రిపేర్ లో ఉన్న అంబులెన్స్ ను బాగు చేయించలేకపోయిన అధికారుల తప్పిదం వల్లే ఈ సంఘటనలో విద్యార్థిని మృతి చెందిందని, సౌత్ క్యాంపస్ లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు, హాస్టల్ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థి లోకమంతా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ తెలంగాణ యూనివర్సిటీ నాయకులు, విదార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అమానవీయ చర్యను ఖండిస్తున్నాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మున్సిపల్ కార్మికుల పట్ల అధికారుల వివక్షను, నిర్లక్ష్య వైఖరిని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తీవ్రంగా ఖండించింది. గురువారం ఉదయం నగరంలో భారీవర్షం కురుస్తుండగా ఒకవైపు మున్సిపల్ కార్మికులు రెయిన్ కోటు, ఇతర రక్షణ పరికరాలు ఏవి లేకుండా ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తుండగా మరోవైపు రెయిన్ కోట్ వేసుకొని డిప్యూటీ కమిషనర్ పర్యవేక్షణ చేస్తూ ఒక కార్మికుడితో గొడుగు పట్టించుకోవడం అమానవీయ చర్య అని, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. కార్మికులకు రక్షణ పరికరాలు, ముఖ్యంగా వర్షాకాలంలో రెయిన్ కోట్లు ఇవ్వాలని టియుసిఐ గా, కార్మిక సంఘాల జేఏసీగా పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా స్పందించని అధికారుల మొండి వైఖరిని నిరసించారు. వెంటనే మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోట్లు, రక్షణ పరికరాలు అందివ్వాలని డిమాండ్ చేశారు.

## పీ.హెచ్.సీల ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించాలి

- ప్రతినెలా కనీసం రెండు సాధారణ కాన్పులు జరిగేలా చూడాలి
- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి
- డొంకేశ్వర్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వైద్యాధికారులకు సూచించారు. సాధారణ చికిత్సలతో పాటు గర్భిణీలకు స్థానికంగానే సుఖ ప్రసవాలు (కాన్పులు) కూడా చేయాలని అన్నారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలు, సహకార సంఘం ఎరువుల గోడౌన్, ఎంపీడీఓ కార్యాలయాలను సందర్శించారు. ముందుగా, పీ.హెచ్.సీని తనిఖీ చేసిన కలెక్టర్ ఓపీ రిజిస్టర్, సిబ్బంది హాజరును పరిశీలించారు. పీ.హెచ్.సీ తో పాటు దీని పరిధిలోని ఆరు హెల్త్ సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేకరించిన బ్లడ్ శాంపిల్స్ ను డీ.హబ్ కు పంపిస్తున్న తీరును పరిశీలించారు. వ్యాక్సినేషన్, టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాల అమలు, ఏ.ఎన్.సీ చెకప్ లు, గ్రామాలలో ఆరోగ్య శిబిరాల నిర్వహణ తదితర కార్యక్రమాల అమలు గురించి ఆరా తీశారు. సుశిక్షితులైన స్టాఫ్ నర్స్ ఉన్నప్పటికీ స్థానికంగా కాన్పులు ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ప్రతీ నెల కనీసం రెండు కాన్పులు స్థానికంగా జరిగేలా కృషి చేయాలని, గర్భిణీలకు స్థానిక పీ.హెచ్.సీలో డెలివరీ చేసే సదుపాయం అందుబాటులో ఉందని ఏ.ఎన్.ఎంలు, ఆశాల ద్వారా వివిధ సమావేశాలలో మహిళలకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శుభాంకర్ కు సూచించారు. నార్మల్ డెలివరీలతో పాటు, అన్ని రకాల వైద్య సేవలు పీ.హెచ్.సీల ద్వారా అందినప్పుడే ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలలో నమ్మకం పెంపొందుతుందని అన్నారు. కాగా, పీ.హెచ్.సీ పనితీరు చక్కగా ఉందని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

## శివాజీ బీడీ యాజమాన్యం మొండి వైఖరి నశించాలి

### కంపెనీ కార్యాలయం ముందు టియుసిఐ ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




శివాజీ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న బీడీ కార్మికుల సమస్యల పరిష్కరించాలని నగరంలోని శివాజీ బీడీ కంపెనీ కార్యాలయం ముందు తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వందలాదిమంది బీడీ కార్మికులతో ధర్నా నిర్వహించారు. మూడు గంటలకు పైగా కార్మికుల ధర్నా చేయడంతో దిగివచ్చిన శివాజీ కంపెనీ జనరల్ మేనేజర్ ధర్మేంద్ర గాంధీ, కార్మిక శాఖ సహాయ కమిషనర్ శ్రావణి సమక్షంలో యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వనమాల కృష్ణ, ఎం. నరేందర్ మాట్లాడుతూ శివాజీ బీడీ కంపెనీ యాజమాన్యం కార్మికులపై వివక్ష చూపుతుందన్నారు. కార్మికులకు సరిపడా పని దినాలను, నాణ్యమైన తునికాకు, పొగాకును ఇవ్వడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాటన్ పేరుతో కార్మికులను, టేకేదారులను దోపిడీ చేస్తుందని ఆరోపించారు. బీడీ కార్మికుల సంఖ్యకు తగ్గట్టుగా పీఎఫ్ ఖాతాలు ఇవ్వడం లేదన్నారు. వెంటనే పనిదినాలు పెంచాలని, నాణ్యమైన తునికాకు, పొగాకు అందివ్వాలని, పిఎఫ్ ఖాతాలు పెంచాలని, చాటన్ పేరుతో చేస్తున్న దోపిడీని ఆపివేయాలని డిమాండ్ చేశారు. దిగివచ్చిన యాజమాన్యం, తక్షణమే పనిదినాలను పెంచుతామని, వీలైనంత త్వరగా పూర్తిస్థాయిలో చర్చలు జరిపి అన్ని డిమాండ్లను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. రాజేశ్వర్, ఎం. వెంకన్న, టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు బి. మల్లేష్, డి. కిషన్, జిల్లా కోశాధికారి పి. సాయిరెడ్డి, జిల్లా నాయకులు బి. మురళి, కిరణ్, రవికుమార్, కే. గణేష్, ఎం. సాయిబాబా, కళావతి, సౌందర్య, లక్ష్మి, గంగామణి, రాధిక, వందలాది మంది బీడీ కార్మికులు పాల్గొన్నారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం, 08-08-2025
3

# డిక్లరేషన్ బీసీల పేరుతో డెసిషన్ మైనారిటీల కోసమే

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

డిక్లరేషన్ బీసీల పేరుతో డెసిషన్ మైనారిటీల కోసమే అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులా చారి ఉన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ అన్ని వర్గల సంక్షేమే బీజేపీ లక్ష్యం అన్నారు సామాజిక న్యాయం బీజేపీ తోనే సాధ్యం అన్నారు. బీసీలకు న్యాయం చేసింది బీజేపీ మాత్రమే బీసీ ప్రధాని నరేంద్ర మోదీ మాజీ, రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్, ప్రసుత రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము లాంటి సామాన్యులను గౌరవ స్థానాలకు చేర్చిన ఘనత బీజేపీదే అని తెలిపారు. కాంగ్రెస్ బీసీ డిక్లరేషన్ ఇచ్చి మైనారిటీ రిజర్వేషన్ అమలు చేయడం మోసం కాదు అంటే మరేంటి అని ప్రశ్నించారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీల కోసం ఏ పని చేశారో ఒక్కటైనా చెప్పగలరా..? బీసీ ఓటుతో గెలిచి మైనారిటీ వర్గాలకే పదవులు ఇచ్చారన్నారు.



బీజేపీ బీసీలకు గౌరవం, అవకాశాలు, భవిష్యత్తు ఇస్తోందని కాంగ్రెస్ మాయ మాటలు మాత్రమే చెప్పి బీసీలను ఓటు బ్యాంక్‌గానే కాదు, నాయకత్వ శక్తిగా చూస్తుందన్నారు. బీజేపీ మోదీ పాలనలో బీసీకి గౌరవం ఉందని, కాంగ్రెస్ పాలనలో మోసం మాత్రమే ఉందని ఆయన ఆరోపించారు. బీసీల పేరుతో పిక్నిక్‌లు చేస్తున్న వారిని ప్రజలు ఎప్పటికైనా గమనిస్తారన్నారు. బీసీల హక్కుల కోసం పోరాడేది బీజేపీ, బీసీ ఓటుతో ఎక్కి మైనారిటీ ఆశీర్వాదంతో పదవులు పంచుకుంటే అది సేవ కాదు 'సెటప్' అని దుయ్యాబట్టారు. డిక్లరేషన్ పేరు బీసీ డెసిషన్ మొత్తం మైనారిటీ అని, ఇదేనా కాంగ్రెస్ మంత్రిత్వ తంత్రం..? అని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు బీసీ ప్రేమ, అనంతరం మైనారిటీ సెటిల్మెంట్... ఇది కొత్త రాజకీయ ప్రేమకథ బీసీలకు దక్కే న్యాయం అన్నారు. ప్రెస్ నోట్‌లోనే మిగిలిపోతుందా అని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అదే విదంగా రాష్ట్ర పార్టీ సూచన మేరకు ఆగష్టు 15వ తేదీ వరకు జిల్లాలో హర్ గర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలని పిలుపు నిచ్చారు. ప్రతి మండల కేంద్రంలో ర్యాలీలు, పోరాట యోధుల విగ్రహాల ను శృద్ధి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ మున్సిపల్ చేర్మెన్ కంచెట్టి గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, నిమ్మల శ్రీనివాస్, బీజేపీ నాయకులు డాక్టర్ కొండ ఆశన్న, అమంద్ విజయ్, రాంచందర్, మాస్టర్ శంకర్, సంతోష్, ముత్యాలు, నారాయణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, జగన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, మల్లేష్ గుప్తా, రాదా, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా కన్వీనర్‌గా కోటగిరి రామాగౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ గా కోటగిరి రామా గౌడ్ ను ఎన్నుకున్నారు. డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు జిల్లా జేఏసీ కార్యాచరణ కమిటీ సభ్యులు మహిపాల్ మహారాజ్, రాష్ట్ర నాయకులు సుమన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా తాళ్ల రాంపూర్ వాసి కోటగిరి రామాగౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా కమిటీ గౌరవ సలహా దారులుగాగంగాధర్ గౌడ్ రిటైర్డ్ డీపీవో ను ఎన్నుకున్నారు. కో–కన్వీనర్లుగా రాజ్ కుమార్, ప్రేమ్ కుమార్,రాం ప్రసాద్, కమిటీ సభ్యులుగా షేక్ హుస్సేన్, సుదర్శన్, ప్రమోద్, భోజన్న, ఒడ్డెన్న, భారత్, రాజేశ్వర్, రాజేష్, రవి నేత పాల్గొన్నారు.

## 'నూతన కార్యవర్గం ఏర్పాటు"

**అధ్యక్ష కార్యదర్శులుగా రతన్ సింగ్, నవీన్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ




తెలంగాణ రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ (బీ ఎమ్ ఎస్) నిజామాబాద్ డివిజన్ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. ఈ కార్యక్రమం వర్ని చౌరస్తాలోని విద్యుత్ భవన్ లో జరిగింది. తెలంగాణ రాష్ట పవర్ ఎంప్లాయిస్ యూనియన్ రి.నెం.జి.445 (భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధం) నిజామాబాద్ డివిజన్ నూతన కార్యవర్గన్ని జిల్లా అధ్యక్షుడు బాధవత్ సంతోష్ కుమార్ ప్రకటించారు. నూతన అధ్యక్షునిగా మాలోత్ రతన్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా సబ్బని నవీన్ కుమార్,వర్కింగ్ ప్రసిడెంట్ గా సుంకరి నరేష్, ట్రేజరర్ గా పెరుమాండ్ల రాజేష్,ఉపాధ్యక్షులుగా ఎన్. ప్రశాంత్ లతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నిజామాబాద్ జిల్లా కార్యదర్శి టీ. మహేందర్ గౌడ్, లాడే రమేష్, స్వప్న పద్మ, విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణపై అవగాహనా ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా,ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి వైద్య సిబ్బంది ఒక అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో విద్యార్థులు గ్రామాల వీధుల గుండా ప్రదర్శన నిర్వహిస్తూ,నులిపురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది,విద్యార్థులు ప్రజలకు నులిపురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలను, వాటిని నివారించే మార్గాలను వివరించారు. ముఖ్యంగా,19 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ నెల 11న డీవార్మింగ్ టాబ్లెట్లు తప్పనిసరిగా వేసు కోవాలని వారు నినాదాలు చేశారు.నులి పురుగుల నివారణతో ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని వారు తెలిపారు.ఈ అవగాహనా కార్యక్రమంలో ఎడపల్లి మండల వైద్యాధికారి డా. వినీత్ రెడ్డి,ఆయుష్ డాక్టర్ వెంకటేష్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఆశకార్యకర్తలు,వైద్య సిబ్బంది, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా ఆకుల రమ, కల్పన శనిశెట్టి**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. సమాజ సేవలో ఏడాది పదవీ కాలానికి గాను ఈ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇన్నర్ విల్ క్లబ్ డిస్ట్రిక్ట్ 315 ఏసీ మెంబర్ ఎం. ప్రేమలత సమక్షంలో ఈ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఇందులో భాగంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ అధ్యక్షురాలుగా ఆకుల రమ, కార్యదర్శిగా కల్పన శనిశెట్టి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇన్నర్ వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఏసీ మెంబర్ ఎం. ప్రేమలత ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు తాజా మాజీ అధ్యక్ష కార్యదర్శులు రూప మిట్టల్, కవిత అగర్వాల్ తమ బాధ్యతలను నూతన అధ్యక్ష కార్యదర్శులకు అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు వారిని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు సులోచన రాణి, సుజాత పాండు, వైశాలి సుబేదార్, డాక్టర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పని చేస్తూ ఫలితాలు సాధించండి

**రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న**

**నిజామాబాద్ బాలికల జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



అధ్యాపకులు సమన్వయంతో పని చేస్తూ మంచి ఫలితాలను సాధించాలని రాష్ట్ర ఇంటర్ బోర్డు నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి దాసరి ఒడ్డెన్న ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ అధ్యక్షతన కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారి మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో చేరిన పేద, బడుగు, బలహీన, మైనార్టీ విద్యార్థినిల అభ్యున్నతికి అన్ని సబ్జెక్టుల అధ్యాపకులు సమన్వయంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశం మేరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించాల్సిందేనని అన్నారు. కళాశాల ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నందున యూనిట్ టెస్టు లు నిర్వహించి మార్కుల ఆధారంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించాలని అన్నారు. ప్రతిభలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారు చదువుకునే విధంగా ఆసక్తినీ కలిగించాలని సూచించారు. అధ్యాపకులందరూ రాష్ట్ర ఇంటర్ బోర్డు సూచించిన టైం టేబుల్ ప్రకారమే తరగతులు నిర్వహించాలని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఎంసెట్ జేఈఈ మెయిన్స్ లో ర్యాంకులు సాధించేందుకుగాను ఫిజిక్స్ వాళ యాప్ ఆన్లైన్ తరగతులను నిర్వహించి విద్యార్థులను చైతన్యవంతం చేయాలని అన్నారు.

**గైర్హాజరైన వారి సమాచారాన్ని తల్లిదండ్రులకు అందజేయాలి**

కళాశాలకు హాజరు కాకుండ గైర్హాజరు అయిన వారి సమాచారం తల్లిదండ్రులకు సెల్ఫోన్ ద్వారా మేసేజ్ సమాచారాన్ని అందజేసే ప్రక్రియ ప్రయోగాత్మకంగా నిజామాబాద్ నుంచి ప్రారంభించాలన్నారు. కళాశాల మైదానాన్ని, తరగతి గదులను ఆయన స్వయంగా పరిశీలించి ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన మొక్కల పెంపకం, మైదానం చదును చేయించి విద్యార్థులకు చదువుకోవాలనే ఆహ్లాదకర వాతావరణం కల్పించి సౌకర్యవంతంగా తీర్చిదిద్దడం పై ఆయన అభినందించారు. కళాశాలలో జరుగుతున్న విద్యా బోధన గురించి రాష్ట్ర ఇంటర్ బోర్డు ప్రత్యేక అధికారి స్వయంగా విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకులదేనని ఆయన ఆదేశించారు. ఏ గ్రూపులో చేరిన విద్యార్థులు అయినా అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణులు కావాల్సిందేనని ఇందుకు శ్రద్ధ, సమన్వయంతో పని చేయాలని అన్నారు. జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ మాట్లాడుతూ నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు పెరగడం పట్ల అధ్యాపకులు, ప్రిన్సిపాల్ చేస్తున్న కృషిని అభినందించారు. నిజామాబాద్ బాలికల జూనియర్ కళాశాల రాష్ట్రంలోనే మోడల్ జూనియర్ కళాశాలగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కళాశాలలో ఉన్న చిన్న చిన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు.

# విద్యార్థులు చదువులో రాణించాలి

**లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి హైదరాబాద్ అధినేత్రి జి. ఆర్. సుజాత**

టైమ్స్ ఆఫ్ వార్త –నిజామాబాద్ సిటీ



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిర్పూర్ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ అంతర్జాతీయంగా పేరు సంపాదించుకోవడం చాలా గొప్ప విషయమని విద్యార్థులకు చదువులలో రాణించేలా చేయూత అందించేలా తమ లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి ఎప్పటికి సహకార అందిస్తుందని, వీటిని ఉపయోగించుకొని చదువుల్లో విద్యార్థులంతా రాణించాలని లయన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి హైదరాబాద్ సంస్థ అధినేత్రి జి. ఆర్. సుజాత సూర్య రాజ్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపూర్ లో లైన్స్ క్లబ్ ఆఫ్ సంస్కృతి హైదరాబాద్ వారిచే విద్యార్థులకు నోటుబుక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సంస్థ అధినేత్రి జి. ఆర్. సుజాత సూర్య రాజ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరిపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాహిత్య సాంస్కృతిక కళా రంగాల్లో రాణిస్తూ జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు అందుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు. ఈ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందరికీ వారు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా క్రమశిక్షణతో కూడిన చదువులు అందుకోవాలని జీవితంలో క్రమశిక్షణ అనేది మంచి దారిని చూపిస్తుందని చదువులో రాణించినవారు దేన్నైనా సాధిస్తారని వారికి ఎల్లప్పటికీ తమ సంస్థ చేయూతగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సమన్వయం చేసిన డాక్టర్ కాసర్ల నరేష్ రావును వారు అభినందించారు. ఈ సమావేశంలో ఇందూరు యువత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సాహిత్యం, కవితా రంగంలో రాణించడం మంచి పరిణామం అని నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులు అందుకుంటున్నారని సిరిపూర్ విద్యార్థులను అభినందించారు. తర్వాత జి. ఆర్. సుజాత సూర్య రాజ్ నేతృత్వంలో పాఠశాల ఆవరణలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ తర్వాత పాఠశాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఉన్న గ్రంథాలయాన్ని వారు సందర్శించారు. గ్రంథాలయంలో కొలువుతీరి ఉన్న సాహిత్య ప్రముఖుల చాయచిత్రాలను, పుస్తకాలను పరిశీలించి వివిధ బోధన ఉపకరణాలను గమనించి వారు ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యమంతా ఈ గ్రంథాలయంలోనే ఉందని కితాబు ఇచ్చారు. విద్యార్థుల కోసం ఇంత మంచి గ్రంథాలయాన్ని తీర్చిదిద్దిన ప్రముఖ కవి, తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో టిటియు జిల్లా అధ్యక్షులు లాటికర్ రాము, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి, అక్బర్ బాషా, డాక్టర్ హాజారే శ్రీనివాస్, లలిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో ఘనంగా కాంగ్రెస్ నాయకుడు పులి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు...





టైమ్స్ ఆఫ్ వార్త –ఎడపల్లి

ఎడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పులి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి.ఆయన సేవానిరతిని గుర్తు చేసు కుంటూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం ఉదయం బాపూనగర్ గ్రామంలోని సాయిబాబా ఆలయంలో పులి శ్రీనివాస్ ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అక్కడే కేక్ కట్ చేసి భక్తులకు పంపిణీ చేశారు.ఆతర్వాత,తన స్వగ్రా మమైన ఏఆర్పీక్యాంపులో నిజామాబాద్‌లోని వెల్నెస్ ఆస్పత్రి, రెడ్ క్రాస్ సొసైటీతో కలిసి యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఒక రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు.అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈవేడుకలకు హాజరైన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, పులి శ్రీనివాస్‌ను అభినందించారు. గ్రామంలో నిరుపేదల కోసం శ్రీనివాస్ నాలుగు ఎకరాల భూమిని ఇళ్ల స్థలాల కోసం కేటాయించారని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, గుర్తుచేశారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తారని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతిరెడ్డి రాజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రామ్మోహన్, తోటరాజశేఖర్, బంజ కామప్ప,లింగం, నారాయణ, కృష్ణ, భాస్కర్ రెడ్డి, అమనుల్లా, కిషోర్, బొబ్బిలి శ్రీనివాస్, రంజిత్, సంజీవ్,గాందరి హన్మంత్ రెడ్డి,వినోద్ సహా పలువురు కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం

**సిజిఆర్ఎఫ్ చైర్మన్ ఎరుకల నారాయణ...**

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి



విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని కన్స్యూమర్ గ్రీవెన్స్ రిడ్రెసల్ ఫోరం చైర్మన్ ఎరుకల నారాయణ స్పష్టం చేశారు.గురువారం ఎడపల్లి మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వినియోగదారులు ఫిర్యాదు చేసిన వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈసందర్భంగా ఆయన రైతులు, వినియోగదారులకు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలని, మోటార్లకు తప్పని సరిగా కెపాసిటర్లను బిగించాలని కోరారు. వినియోగదారుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తమ ఫోరం నిరంతరం కృషి చేస్తుందని, ఎలాంటి అపోహలకు గురికావాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు.ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వేదికలో 4విద్యుత్ సమస్యలపై పిర్యాదులు అందాయని వాటిని వారం రోజుల్లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ఎఫ్ సభ్యులు సలంద్ర రామకృష్ణ, లకావత్ కిషన్, మద్రిపల్లి రాజాగౌడ్, ట్రాన్స్‌కో డీఈ ముక్తార్, ఏడీ ప్రభాకర్, ఏఈ కిషోర్ రెడ్డి, లైన్ మెన్ పవన్, జేఎల్ఎం లక్ష్మణ్, విద్యుత్ అధికారులు,వినియోగదారులు, రైతులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# డబుల్ బెడ్ రూం ఇండ్ల పెండింగ్ పనులను పూర్తి చేయాలి

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

## పెండింగ్ పనులపై ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




జిల్లాలోని నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీమ్గల్ మున్సిపల్ పట్టణాలలో డబుల్ బెడ్ రూం ఇళ్లకు సంబంధించిన పెండింగ్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అంకిత్ తో కలిసి విద్యుత్, మున్సిపల్ అధికారులు, ఆర్అండ్బి, హౌసింగ్, పంచాయతీ రాజ్ తదితర శాఖల ఇంజినీరింగ్ అధికారులతో డబుల్ బెడ్ రూం ఇళ్ల అసంపూర్తి పనులు, ఇతర పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., అర్బన్ ఏరియాలలో పెండింగ్‌లో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిధులు అందుబాటులో ఉన్నందున, విద్యుత్ కనెక్షన్లు, మంచినీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అసంపూర్తిగా ఉన్న కల్వర్టులు, రోడ్లు, వంతెనల పనులను వేగవంతంగా జరిపించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు. ఒక్కో పని వారీగా పనుల ప్రగతిని కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులకు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, అంగన్వాడీ సెంటర్లు, పాఠశాలలో అదనపు తరగతి గదులు, టాయిలెట్స్ పనులు, అదనపు కలెక్టర్ల నివాస బంగ్లాలు ఇత్యాది భవన నిర్మాణాలు వేగంగా పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. న్యాయాధికారుల భవనాలకు, ఆర్ అండ్ బీ అతిథి గృహంకు మరమ్మతులు నాణ్యతతో చేపట్టి గడువు లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. జీ జీ హెచ్ ఆసుపత్రిలో లీకేజీలు, ఫ్లోరింగ్, కిటికీల అద్దాల మరమ్మతులు కూడా వెంటనే పూర్తి చేయించాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు కార్యస్థానాల్లో ఉంటూ పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని సూచించారు. సమీక్షలో సంబంధిత శాఖల ఈ.ఈ లు, డీ.ఈలు, ఏ.ఈలు పాల్గొన్నారు.

## సిర్పూర్ జెడ్ పి హెచ్ఎస్‌లో ఘనంగా అక్షర రక్షాబంధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




పాఠశాలలో చదువుతున్న విద్యార్థినినీ విద్యార్థుల మధ్య సోదర బంధం అనేది చదువుల్లో రాణించటానికి, ఎదగడానికి దోహదం చేస్తుందని, ఒకరి పట్ల ఒకరికి ఆత్మీయతను, గౌరవాన్ని కలిగించే పండుగల్లో రక్షాబంధనం ఒకటని, ఈ రక్షాబంధనాన్ని అక్షరాలతో నిర్వహించుకుంటున్న విద్యార్థులందరికీ అభినందనలు అని సిరిపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. సత్యనారాయణ తెలిపారు. గురువారం సిర్పూర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో అక్షర రక్షాబంధనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎర్రోళ్ల గంగాధర్ మాట్లాడుతూ పాఠశాలల్లో సోదర సోదరీ బంధాన్ని పెంపొందించే రక్షాబంధనాన్ని అదీ అక్షరాలతో నిర్వహించడం చాలా గొప్ప విషయమని ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, విద్యార్థులకు ప్రత్యేకంగా అక్షరాలతో తయారుచేసిన రాఖీలను ధరింపజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు విద్యార్థుల మధ్య ఆత్మీయతను, స్నేహ బంధాన్ని పటిష్ట పరుస్తాయని ప్రధానోపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్లను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి, అక్బర్ బాషా, వందన, డాక్టర్ హజారే శ్రీనివాస్, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ పట్టణంలోని సుభాష్ నగర్ లో గల నారాయణ పాఠశాలలో రక్షా బంధన్ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ కలిసి రక్షా బంధన్ ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఏ విధంగా అక్కా చెల్లెళ్ళు తమ సోదరులకు రాఖీలు కట్టి ప్రేమ, ఆప్యాయతలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎమ్ శివాజీ పాటిల్ మాట్లాడుతూ రక్షా బంధన్ అనేది సోదర, సోదరీమణుల మధ్య ఉన్న అనుబంధాన్ని తెలిపే పండుగ అని, ఈ పండుగను జరుపుకోవడం ద్వారా పిల్లలు ఒకరికొకరు సహాయం చేసుకోవడం, ప్రేమగా మెలగడం నేర్చుకుంటారని తెలిపారు. ప్రిన్సిపాల్ చందన మాట్లాడుతూ సోదరులు ఎల్లప్పుడూ తమ సోదరీమణులకు రక్షగా ఉండాలని తెలిపారు. ఈ రక్షాబంధన్ వేడుకలలో పాటశాల కోఆర్డినేటర్స్ అజీమా, కల్పన, వైస్ ప్రిన్సిపాల్ తిరుమల పాల్గొన్నారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సోదరభావం, స్నేహ భావాన్ని పెంపొందించేలా ఉందని పాఠశాల సిబ్బంది తెలిపారు.

## ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియా సందర్శించిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



చిన్నయానాం శివారులోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్ ఏరియాను కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి గురువారం సందర్శించారు. కుటుంబ సభ్యులతో కలిసి పర్యాటకులు ఈ ప్రదేశానికి వస్తుండడాన్ని గమనించిన కలెక్టర్, ప్రమాదాలు చోటుచేసుకోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ డీ.ఈ రవికి సూచించారు. బ్యాక్ వాటర్ ఏరియాలో నిలువ ఉన్న నీటిమట్టం, గోదావరి ప్రవాహాన్ని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కురిసి, ఎగువన గల మహారాష్ట్ర నుండి గోదావరికి వరద ప్రవాహం పెరిగిన సమయాలలో గోదావరి తీర ప్రదేశాలకు ఎవరూ వెళ్లకుండా చూడాలన్నారు. పరీవాహక ప్రాంతాల ప్రజలను కూడా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. బ్యాక్ వాటర్ ఏరియాను పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దే ప్రతిపాదనల గురించి అడిగి తెలుసుకుని, అందుకు అనుకూలంగా ఉన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ పుట్టినరోజు వేడుకల్లో జిల్లా నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పుట్టినరోజును పురస్కరించుకొని టీఎన్జీవో కేంద్ర కార్యాలయం హైదరాబాద్ ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోస్ అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ పాల్గొన్నారు. ముందుగా జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా అధ్యక్షులు సుమన్ కుమార్ స్వయంగా రూపొందించి గాయకుడు అష్టగంగాధర్ పాడిన పాటను మారం జగదీశ్వర్ చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం టీఎన్జీవో నిజాంబాద్ జిల్లా పక్షాన దీక్ష వస్త్రంతో ఘనంగా సన్మానించి డ్రై ఫ్రూట్ బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ తోపాటు టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, భీంగల్ యూనిట్ అధ్యక్షులు సృజన్ కుమార్, సర్వే స్పెషల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సూర్యప్రకాష్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ సాగర్ చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులోని అశోక్ సాగర్ చెరువులో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం కావడం స్థానికంగా కలకలం సృష్టించింది. గురువారం ఉదయం చెరువులో మృతదేహం తేలియాడటాన్ని గమనించిన స్థానికులు వెంటనే ఆరవ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడికి సుమారు 50ఏళ్ల వయస్సు ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతుని వివరాలు ఇంకా తెలియరాలేదు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుని వివరాలు తెలిసినవారు ఎవరైనా ఉంటే వెంటనే ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ రిజర్వేషన్ సాధన కొరకు కాంగ్రెస్ పార్టీ మహాధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. అనంతరం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం ఢిల్లీలోని సీఎం నివాసంలో సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీ రిజర్వేషన్ పై చర్చించారు. అనంతరం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ (ఏఐసీసీ ) నూతనంగా నిర్మించిన ఇంద్ర భవనాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి సందర్శించారు. ఇంద్ర భవనంలో కాసేపు పర్యటించి భవనంలో ఉన్న కార్యాలయం గురించి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, ఐ సి డి ఎం ఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, నిజామా బాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ప్రొద్దుటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరి మల్లికార్జున రావు,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి రాంకిషోర్,సీపీఐ,కాంగ్రెస్ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## వీరన్నగుట్టలో వాచ్‌మెన్‌పై దాడి.. ఇద్దరిపై కేసు నమోదు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం వీరన్నగుట్టలోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వాచ్‌మెన్ గాదె వీరయ్య,అతని భార్యపై ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. బుధవారం రాత్రి ఒంటిగంట సమయంలో ఈ ఘటన జరిగింది. పాఠశాల ఆవరణలో అనుమానా స్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను వాచ్‌మెన్ వీరయ్య ప్రశ్నించగా, వారు అతనితో గొడవకు దిగారు. తర్వాత వాళ్లు పాఠశాల గేటు దూకి వీరయ్యతో పాటు అతని భార్య శ్యామలపై కూడా దాడికి పాల్పడ్డారు. బాధితుడు వీరయ్య ఫిర్యాదు మేరకు, జాదవ్ రాజ్ మరియు అతని స్నేహితుడిపై కేసు నమోదు చేసినట్లు రెంజల్ ఎస్సై చంద్ర మోహన్ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా ద్వజస్తంభ పునఃప్రతిష్ఠ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కృష్ణనగర్ రామాలయంలో గురువారం ద్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ వీడిసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు సంప్రదాయ వేషధారణలో రామాలయానికి వచ్చారు. మహిళలు మంగళహారతులు అందించగా, వేద పండితుల వేదఘోషల మధ్య పుష్పార్చనలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ద్వజస్తంభానికి జలాభిషేకం, పుష్పాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “హిందూ సంప్రదాయాలను నిలుపుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఇలాంటి భక్తి కార్యక్రమాలు యువతకు స్ఫూర్తిగా నిలవాలి” అని అన్నారు. కార్యక్రమం అనంతరం శ్రీరాముని ప్రసాదంగా అన్నదానం నిర్వహించారు. గ్రామస్థుల ఆధ్యాత్మిక భక్తి పెద్ద సంఖ్యలో కనిపించింది.



TIMES OF VARTHA (08-08-2025)_times of varha main (13-2).qxd 8/8/2025 6:15 AM Page 5



# అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

- కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పిలుపు
- ఆయిల్ పామ్ సాగు అన్ని విధాలుగా శ్రేయస్కరం
- స్వీయ అనుభవాన్ని వెల్లడించిన ఆదర్శ రైతు గంగారెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

అధిక దిగుబడి, మంచి మద్దతు ధరతో గణనీయమైన లాభాలను అందించే ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు జిల్లాలోని ఆదర్శ రైతులు ముందుకు రావాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో కలెక్టర్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన సందర్భంగా, సహకార సంఘం ఎరువుల గోడౌన్ వద్ద స్థానిక రైతులతో భేటీ అయ్యారు. సంప్రదాయ పంటల స్థానంలో ఆయిల్ పామ్ సాగు చేపడితే కలిగే ప్రయోజనాల గురించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ సాగు చేపట్టిన నూత్ పల్లి గ్రామ ఆదర్శ రైతు గోపిడి గంగారెడ్డి కలెక్టర్ సమక్షంలో తన స్వీయ అనుభవాలను తోటి రైతులకు తెలియజేశారు. గత మూడు సంవత్సరాల క్రితం తాను నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ప్రభుత్వ సబ్సిడీతో ఆయిల్ పామ్ పంట వేశానని, ప్రస్తుతం తొలి దిగుబడి చేతికి వచ్చిందని రైతు తెలిపారు. అంతర పంట సాగు ద్వారా అదనపు ఆదాయాన్ని సైతం ఆర్జించడం జరిగిందని వివరించారు. డ్రిప్ ఏర్పాటు కోసం 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వమే డ్రిప్ పరికరాలను సమకూర్చిందని అన్నారు. తనతో పాటు మరో పది మంది రైతులు కలిసి ఖమ్మం జిల్లా అశ్వారావుపేట, సత్తుపల్లి ప్రాంతాలకు వెళ్లి ముందుగా ఆయిల్ పామ్ సాగును అధ్యయనం చేశామని, ఏ రకంగా చూసినా ఈ పంట అధిక లాభాలు అందిస్తుందని గమనించి తాము కూడా ఆయిల్ పామ్ సాగు చేశామన్నారు. పసుపు, మొక్కజొన్న వంటివి పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరం అని నిరూపితం అయ్యిందని రైతు గంగారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బైబ్యాక్ ఒప్పందాన్ని అనుసరిస్తూ, ప్రీ-యూనిక్ కంపెనీ వారు మద్దతు ధర చెల్లిస్తూ పంట దిగుబడిని సేకరిస్తున్నారని అన్నారు. పంట సాగులో తనకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని, పైపెచ్చు ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ పామ్ సాగుకు శ్రమ కూడా ఎంతో తక్కువ అని తన స్వీయానుభావాన్ని వెల్లడించారు. ఏ రకంగా చూసినా అధిక ప్రయోజనాలు అందించే ఆయిల్ పామ్ సాగు ఎంతో శ్రేయస్కరమని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదర్శ రైతు గంగారెడ్డిని అభినందించారు. ఇతర రైతులు కూడా ఇదే స్ఫూర్తితో ఆయిల్ పామ్ సాగును చేపట్టి ఆర్థిక పరిపుష్టి సాధించాలని అన్నారు. ఈ పంట సాగుకు జిల్లాలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని, చేపూర్ వద్ద గల నర్సరీలో నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. స్థానికంగా జిల్లాలోనే ఆయిల్ పామ్ ఫాక్టరీ కూడా ఏర్పాటు కానుందని తెలిపారు. ఈ పంట గురించి, మార్కెట్ లో దీనికి గల డిమాండ్ గురించి ప్రతి రైతు తెలుసుకోవాలని సూచించారు. వంట నూనె తయారీతో పాటు ఇతర అనేక ఉత్పత్తుల్లో వినియోగించే ఆయిల్ పామ్ పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఆయిల్ పామ్ పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే, రైతులు అధిక లాభాలు ఆర్జించవచ్చని, ప్రభుత్వం పెద్ద ఎత్తున రాయితీలతో కూడిన ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. ఈ పంట సాగు చేస్తున్న రైతులకు ఎకరాకు సాలీనా 4200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఇన్ పుట్ సబ్సిడీని రైతు ఖాతాలో జమ చేస్తోందని తెలిపారు. డ్రిప్ ఇరిగేషన్ యూనిట్ ను 90 శాతం సబ్సిడీతో మంజూరు చేస్తోందని, ఆయిల్ పామ్ మొక్కలపై కూడా సబ్సిడీని అందిస్తోందని అన్నారు. ఆయిల్ పామ్ బోర్డు ఉన్నందున పంట అమ్మకం, మద్దతు ధర విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన పని లేదన్నారు. మొక్కలు అందించిన కంపెనీలే, బోర్డు ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పంటను కొనుగోలు చేస్తాయని తెలిపారు. ఎకరం విస్తీర్ణంలో సుమారు పది టన్నుల వరకు దిగుబడి వస్తుందని, అంతర పంట వేసుకొని అదనపు లాభాలను సైతం పొందవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం మార్కెట్లో ఈ పంటకు ఉన్న డిమాండ్ ను బట్టి చూస్తే ఎకరానికి కనీసం రూ. లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం ఆర్జించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఒక్కసారి ఆయిల్ పామ్ సాగు చేపడితే, కనీసం ముప్పై సంవత్సరాల పాటు ఈ పంట ద్వారా ఏటేటా గణనీయమైన ఆదాయం పొందవచ్చని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తామని కలెక్టర్ తెలిపారు

# నిరుపేద, వికలాంగు, వృద్ధులకు, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి...

**ఇందిరమ్మ కమిటీలను రద్దు చెయ్యాలి..**

**10 ఎకరాల భూమీ వున్నవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం ఏంటి....?**

**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి .**

**సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి డిమాండ్.**



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నిరుపేద, వికలాంగ, వృద్ధులకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో పంచాయతీ ఆఫీస్ ఎదురుగా ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలను వెంటనే రద్దు చేయాలని, కమిటీలు ఏర్పాటు చేయడం వల్ల నిరుపేదలు వికలాంగులు వృద్ధులు అనేకమంది అర్హులైన నిరుపేదలు ఇంద్రమ్మ ఇల్లు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. అంతేకాదు ఇందిరమ్మ కమిటీలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని గ్రామాలలో 10 ఎకరాలు భూమున్న భూస్వామికి కూడా నాగులవంచ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ నాయకులకి ఉందని అలా ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు తీసుకునే వ్యక్తి కాంగ్రెస్ నాయకుడు అయి ఉండాలి తప్ప రాజకీయాలకి అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం విఫలమైతుందని తెలిపారు. ప్రభుత్వం నిరుపేదల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇల్లు అందుతాయని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్క గ్రామాలలో ఏం జరుగుతుందో తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాలలో నాయకత్వం ఇంద్రము కమిటీలు కలిసి అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తుంటే కనీసం ఆరా తీయలేని నాయకులు చర్యలు తీసుకోలేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి గ్రామాలలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలని అర్హులైన అందిర్ పేదలకు ఇల్లు ఇవ్వాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఆలస్యం రవి ,తోటకూరి వెంకట నరసయ్య, గ్రామ శాఖ కార్యదర్శి రౌతు అప్పారావు ,కందరుబోయిన కొండలరావు , ఏరదేశి గోపాలరావు, బైరు రామయ్య ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప కోశాధికారి కార్యాలయము ముస్తాబు...





**మరి ముహూర్తం ఎప్పుడు సారు...!**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల పరిధిలోని ఉప కోశాధికారి కార్యాలయం గత కొన్ని నెలల నుండి వాయిదాలు పడుతూ పనులు అరకొరగా నెమ్మదిగా బిల్లులు రాట్లేవని తెలియజేశారు. 15 లక్షల నిధులు ఇచ్చినా కానీ ఇంకా కొన్ని సౌకర్యాలు కావడం లేవని నిధులు సరిపోక కాంట్రాక్టర్ బిల్లులు రావడంలేదని నిర్లక్ష్యంతో గత కొన్ని నెలల నుండి సర్వసభ్య సమావేశాలలో కూడా నూతన ఎస్టిఓ కార్యాలయం కొన్ని నిధులతోనే ఆగిపోతుందని శాసనసభ్యునికి తెలియపరచడం జరిగింది. ఆ తదుపరి శాసనసభ్యులు ఇంజనీరింగ్ అధికారులతో డిఇతో మాట్లాడి కొద్ది నిధులను ఈ బిల్డింగుకు సమకూర్చినట్లైతే మనుగడ లోకి వస్తుందని అధికారులు తెలపడంతో తక్షణమే ఈ ఎస్ టి ఓ కార్యాలయం మొత్తం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేయాలని ఎదురుచూస్తున్న అధికారులు ఉద్యోగస్తులు,గతంలో ఉన్న పాత బిల్డింగ్ లో పెచ్చులు ర్యాలీ వర్షాలు వచ్చినప్పుడు గాలి వానలకు సరిగా లేక కురుస్తుండడంతో ఫైల్ ఆగమయితున్నాయని ఎస్ టి ఓ అధికారి వెంకటేశ్వర్లు తెలియపరిచారు. అయినా పాత బిల్డింగు మా సిబ్బందికి వచ్చి పోయే ఉద్యోగస్తులకు కస్టమర్లకు కూర్చోవడానికి కూడా స్థలము లేక ఆఫీసు బయట చెట్టు కింద నిరీక్షించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున తక్షణమే ఈ నూతన బిల్డింగును ప్రారంభోత్సవం చేయాలని మండలంలోని ఉద్యోగస్తులు రిటైర్డ్ ఉపాధ్యాయులు పలు మండలాల వ్యాపారవేత్తలు కోరుతున్నారు.

# షైన్ హై స్కూల్ లో ఘనంగా రాఖీపూర్ణిమ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

మండల పరిధిలోని రావినూతల షైన్ హై స్కూల్ లో రాఖీపూర్ణిమ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు అందరు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.బాలికలు అందరు బాలురకు రాఖీలను కట్టారు.. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ, ధర్మ పరిరక్షణ ప్రభోదమే రాఖీ అని, శ్రావణ పౌర్ణమి నాడు జరుపుకోవడం తెలుగువారి సంప్రదాయం అన్నారు. అన్నా చెల్లెళ్ళు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా సోదరుల చేతికి రాఖీ కట్టి, వారు చేపట్టే ప్రతి పని విజయవంతం కావాలని సోదరి ఆశిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మియా, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్డిడి కార్యక్రమం పై టాస్క్ ఫోర్స్ మీటింగు ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని ఎంపీడీవో ఆఫీస్ నందు ఎన్డిడి కార్యక్రమం పై టాస్క్ ఫోర్స్ మీటింగు ఏర్పాటు చేయడం జరిగినది. వచ్చే సోమవారము అనగా 11. 8. 2025న. జాతీయ నులిపురుగుల కార్యక్రమం ఉన్నందున ఈరోజు మండల టాస్కోర్స్ మీటింగు చింతకాని ఎంపీడీవో ఆఫీసు నందు ఏర్పాటు చేయనైనది. చింతకాని ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు,చింతకాని వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రతి ప్రైవేటు స్కూలు గవర్నమెంట్ స్కూలు ,అంగన్వాడి సెంటర్ నందు ఏర్పాటు చేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆల్బెండజోల్400 ఎం జి మాత్రమే సింగల్ డోస్ గా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతున్నది. మొత్తము బాలురు బాలికలు మండలంలో ఉన్న ప్రైవేటు గవర్నమెంట్ అంగనవాడి పిల్లలందరూ 69 79 గా టార్గెట్ ఇవ్వనైనది. అదేవిధంగా ఒక సంవత్సరం లోపు పిల్లలకు ఆఫ్ మాత్ర ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసున్న పిల్లలకు ఒక మాత్రగా డోసు వేసుకోవాల్సిందిగా సూచించనైనది అదేవిధంగా ఏదైనా క్రానిక్ డిసీజ్ ఉన్న యెడల జ్వరము లక్షణాలు ఉన్న ఎడల మాపపు కింద ఈనెల 18వ తారీకు గృహ సందర్శనములో ఇవ్వనైనదని నిర్ణయించడం జరిగినది ఏదైనా దీర్ఘకాలిక జబ్బులు ఉన్నచో వారికి అవసరం లేదని మరియు కడుపులో నొప్పి వాంతులు ఉన్న యెడల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించిన అయినది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామారావు ,సిడిపిఓ కమల ప్రియ , సి హెచ్ ఓ వీరేందర్ సూపర్వైజర్లు నాగేశ్వరావు కృష్ణారావు, సిస్టర్ రజిని మొదలైన వారు పాల్గొన్నారు.

# యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలోని చిన్నమండవ గ్రామంలో వరి వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ సంచాలకులు విజయ చంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ చంద్ర గారు మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని ,ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల వ్యవసాయ అధికారిణి సోములపల్లి మానస,వ్యవసాయ విస్తరణ అధికారి డి కల్యాణి మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలోని లచ్చగూడెం, నాగిలిగొండ, పాతర్లపాడు నాగులవంచ గ్రామాల్లోని ఫెర్టిలైజర్ షాపులను జిల్లా వ్యవసాయ అధికారి ధనసారి పుల్లయ్య తనిఖీ చేయడం జరిగింది. ఎరువుల స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్ ,బిల్ బుక్, ఇన్వాయిస్ లను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలని మరియు రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలియజేయడం జరిగింది. రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని మనకు జిల్లా నుంచి ఎప్పటికప్పుడు మండల కోటను కేటాయిస్తున్నారని రైతులు ఎవరు ఆందోళన చంద వద్దని చెప్పారు. అలాగే ప్రవేట్ ఎరువుల డీలర్లు ఎరువుల కృత్రిమ కొరత సృష్టించవద్దని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. అలానే ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే అమ్మాలని అధిక ధరలకు అమ్మితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ ధికారి మానస, నాగులవంచ సొసైటీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త since 2007 తెలుగు దిన పత్రిక www.timesofvartha.com
జనరల్ న్యూస్ GENERAL NEWS
శుక్రవారం, 08-08-2025 6

# ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ

- విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు
- సమయపాలన పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు
- కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కు సోకాజు నోటీసులు
- రికార్డులు సక్రమంగా రాయలేదని మందలింపు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్.పవార్..



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల పరిధిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని వివరాలను ఇన్చార్జి డాక్టర్ నిర్మల్ కుమారును అడిగి సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బంది కూడా ఎల్లవేళలా ప్రజలకు సేవలు అందించాలని ఈ ప్రాంతంలో బీద ప్రజలు ఎక్కువగా ఉన్నారు ప్రతిరోజు ఓపి 150 నుండి 200 మంది రావడం జరుగుతుందని తెలిపారు. ఈరోజు బ్లడ్ టెస్ట్ 30 మంది వచ్చినట్లుగా సమాచారం అదేవిధంగా ఎక్రే పనిచేస్తుందా వాటి గురించి తెలుసుకున్నారు హెడ్ నర్సులు సిస్టర్లు అందుబాటులో ఉండాలని మీరు చేసే పని రాతపూర్వకంగా ఆన్లైన్లో వైద్యులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఉన్నాయని ఏమీ లేవు మాకు తెలియపరచాలని ఆయన తెలిపారు. అదేవిధంగా హాస్పిటల్లో కొంతమంది రోగులు బెడ్లపై ఆరోగ్యం బాగా లేని వారు చికిత్సలు పొందుతూ వైద్య సదుపాయాలు అన్ని జరుగుతున్నాయని అక్కడ ఉన్న పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హాస్పిటల్ ముందు భాగంలో ఒక మొక్కను నాటారు. ఈ హాస్పిటల్ 100 పడకల హాస్పిటల్ కట్టడం జరుగుతున్నది పనులు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు ఇప్పటికీ మూడు అంతస్తులు భవనం స్లాబ్ వేయడం జరిగిందని చూపెట్టారు ఇక్కడ నుండి కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు అక్కడ ఉన్న వసతులు ఉపాధ్యాయులతో ప్రిన్సిపాల్ తో పిల్లల బాగోగులు వారు చదువుకుంటున్న విద్య గురించి అడిగి తెలుసుకుని వారికి కొన్ని పాఠాలు చెప్పి చదివించారు వారికి మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచనలు ఇచ్చారు. వచ్చే పదవ తరగతి పరీక్షలో మీకు ఎంత శాతం మార్పులు తెచ్చుకుంటారని వారిని అడిగి తెలుసుకున్నారు. వచ్చేసరికి పదో తరగతిలో మాకు 90% కన్నా ఎక్కువగా మార్కులు తెచ్చుకుంటామని పిల్లలు కలెక్టర్ కు భరోసా ఇచ్చారు. దానితో సంతృప్తి చెందిన కలెక్టర్ అభినందనలు తెలిపారు మంచిగా చదువుకొని మంచి మార్కులు తెచ్చుకున్న వారికి భవిష్యత్తు ఉంటుందని వారు తెలిపారు. కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు జిల్లా కలెక్టర్ వారి బృందం చే ఒక ఫోటోను తీశారు. అక్కడ నుండి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ సిబ్బందితో ధరణి రిపోర్టర్ గురించి మండలంలో రైతులు వారి భూముల అవకతవకల గురించి అన్ని రిపోర్టులను చూసి న్యాయంగా నిర్ధారణ చేసి ఎవరి భూములు వారికి ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని వారికి తెలిపారు అక్కడ ఉన్న కొంతమంది రైతులతో ముచ్చడించారు. మీకు గతంలో పొరపాట్లు చేసుకోవచ్చని ఇంకా కొన్ని రోజులలో ధరణి లో పెట్టుకున్న అప్లికేషన్లు సరి చేస్తామని ఎలాంటి ఇబ్బందులు పడకుండా న్యాయంగా మీరు కొన్న భూములు మీకే చెందుతాయని ఎలాంటి సందేహం లేదని వారు తెలిపారు. అక్కడ నుండి పెస్టిసైడ్స్ షాపును పరిశీలించారు. యూరియా డిఏపి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని వారు సూచించారు వారి మధ్య కాలంలో అమ్మిన లెక్కలను పరిశీలించారు. పెస్టిసైడ్ షాపులో ప్రతిరోజు బ్లాక్ బోర్డుపై నిలువలను చూయించాలని డీలర్లతో అగ్రికల్చర్ అధికారితో మాట్లాడుతూ ప్రతి ఐటెం ఎమ్మార్పీ రేటుకు రైతులకు అందిస్తూ అందరికీ బిల్లులు ఇవ్వాలని ఎక్కువ ధరలు అమ్మిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దయానంద్ ఎంపీడీవో శేషు కుమార్ డాక్టర్ నిర్మల్ కుమార్, అగ్రికల్చర్ అధికారి ఏ డి. రాంబాబు,ఎంఈఓ బోయిన్ లింగయ్య. పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ఎంపీడీవో సిబ్బంది కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్. హాస్పిటల్ డాక్టర్లు స్టాప్ హెడ్ నర్సులు సిస్టర్లు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచిర్యాలను అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాను నిరక్షరాస్యులు లేని అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య తెలిపారు. నవభారత సాక్షరత కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్ యాదయ్య, విద్యాశాఖ అదనపు సంచాలకులు శ్రీనివాస్ చారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ, ఉల్లాస్ కార్యక్రమం ప్రత్యేకంగా 3 అంశాలతో ఉంటుందని, మొదటిది 15 సంవత్సరాలు దాటిన నిరక్షరాస్యులకు విద్యను అందించడం, రెండవది 10వ తరగతి, ఇంటర్ అనుత్తీర్ణులైన వారిని ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయడం, మూడవది సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి చేయూత అందించడం జరుగుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ అక్షరాస్యతా కార్యక్రమాలలో పాల్గొని, సమాజంలో ఉన్న నిరక్షరాస్యతను నిర్మూలించవలసిన అవసరం ఉందని, ప్రతి మండలం నుండి ఇద్దరు రిసోర్స్ పర్సన్లు మండల కేంద్రంలో జరిగే శిక్షణలో పాల్గొని, గ్రామస్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. 1971 నుండి వయోజన విద్యా కార్యక్రమాలు ఇందులో భాగంగా జిల్లాలోని 31 వేల 435 మంది నిరక్షరాస్యులను గుర్తించి, వాలంటీర్ల ద్వారా చదువు చెప్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, కమ్యూనిటీ మొబైల్ అధికారి చౌదరి, క్వాలిటీ కోఆర్డినేటర్స్ సత్యనారాయణమూర్తి, శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని మహిళా మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో గురువారం నాడు వివాహిత మహిళ ఉరివేసుకొని మృతి చెందింది. మృతురాలు అయిన పటేల్ నిర్మల- భర్త శ్రీనివాస్, 37 సంవత్సరాలు ,కులం ముదిరాజ్ వృత్తి వ్యవసాయ కూలీ, నివాసం చించెల్లి గ్రామం, బీర్కూరు మండలం ఆమెకు 26 సంవత్సరాల క్రితం పెళ్లి జరిగింది. ఇద్దరు కూతుళ్లు సంతానం కలరు. గత 15 సంవత్సరాల నుండి మనస్పర్ధలు కారణంగా భర్త తనతో దూరంగా ఉంటున్నాడు. మృతురాలు తన పెద్ద కూతురు పెళ్లి జరిపించింది. రెండవ కూతురు పెళ్లి ఎలా చేయాలి అని తరచుగా బాధపడుతూ, మనస్తాపంతో జీవితం మీద విరక్తి చెంది తనకు తానుగా బోర్లాం క్యాంపులోని మొండి బసవన్న దేవాలయానికి చెందిన రేకుల షెడ్డు కు గల ఇనుప రాడుకు చీర కొంగుతో ఉరివేసుకొని చనిపోయినది. మృతురాలి పెద్ద కూతురు మార్చబోయిన సరిత దరఖాస్తుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.

## నాగులవంచ కళాశాలలో టెలి మానస్ సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో టెలి మానస్ సదస్సు జరిగినది .ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ సంస్థ నుంచి కె శ్రీనివాసరావు ,హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు ,పీహెచ్ సీ నుంచి డాక్టర్ మాధవరావు ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మల్లయ్య మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందము విద్యార్థిని ,విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## గ్రామీణ వికాసం సౌభాగ్యం బిజెపితోనే సాధ్యం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలంలో ప్రతి గ్రామానికి కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి కరపత్రాలు కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది. అలాగే చింతకాని మెయిన్ సెంటర్ లో 83, 84 బూతులలో కేంద్ర ప్రభుత్వ పథకాలు గురించి ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా సీనియర్ నాయకులు జ్వాల నరసింహ రావు , మందడపు సుబ్బారావు మాట్లాడుతూ మన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరనుంచి గత 11 ఏళ్లలో ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి, మారుమూల పల్లెటూర్లు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని పార్టీ కార్యకర్తలు కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వాళ్ళని చైతన్య పరచాలని రాబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రతి గ్రామాలలో వార్డ్ మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీ లుగా,జడ్పిటిసిలుగా పోటీ చేయాలనే వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు కోరిపెల్లి శ్రీను

## సమ్మె నోటీస్ అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

104 ఉద్యోగులకు ఏప్రిల్ నెల నుండి వేతనాలు రాకపోవడం నాలుగు మాసాలు గడిచి పోయింది వేతనాలు లేక అలాగే కంటిన్యూషన్ ఆర్డర్స్ రాకపోవడం, జీతాలు ఎవరిస్తారో తెలియని పరిస్థితిలో వ్యవస్థ ఉన్నందున శుక్రవారంనుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులంతా విరామం ప్రకటి స్తున్నారు. విధులకు హాజరు కావడం లేదు.

# ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా ప్రతిభ పురస్కారాలతో సత్కరించడం జరుగు తుందని, ఆసక్తిగా అభ్యర్థులు ఇంటర్నేషనల్ ప్రతిభ అవార్డులకు దరఖాస్తులు చేసుకోవాలని ఆర్గనైజేషన్ నిర్వా హకులు డాక్టర్ సరోజనమ్మ గురువారం ప్రకటనలో తెలిపారు. ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి విశ్వమాత మదర్ థెరిస్సా ఇంటర్నేషనల్ ప్రతిభ పురస్కారం, తెలంగాణ ఉద్యమ కారుడు ప్రొఫెసర్ జయశంకర్ నేషనల్ ప్రతిభ పురస్కారం, స్వాతంత్ర్య సమర యోధురాలు చాకలి ఐలమ్మ ఉత్తమ ప్రతిభ పుర స్కారం, స్వాతంత్ర్య సమర యోధుడు కొమరం భీమ్ ఉత్తమ ప్రతిభ పుర స్కారం మహా నీయుల పేరిట పురస్కారాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. సామాజిక సేవ, పర్యావరణ సంరక్షణ, చెట్ల పెంపకం, కాలుష్య నివారణ, ఆధ్యాత్మికం, జానపద, శాస్త్రీయ కళలు, సాహిత్యం, సంగీతం, గానం, నాట్యం, చిత్రకళ, ఫోటోగ్రఫీ, నటన, దర్శకత్వం, విద్య, వైద్యం, క్రీడలు, వృత్తి కళలు, సినిమా రంగం, షార్ట్ ఫిలిమ్స్, యూట్యూబర్లు, గ్రామ సేవా (సర్పంచ్, ఉప సర్పంచ్), నాటక రంగం తదితర రంగాలకు చెందినవారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 18, 2025 లోగా తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. మరిన్ని వివరాలకు 6302908528 సెల్ నెంబర్ ను సంప్రదించాలని, షరతులు వర్తిస్తాయని తెలిపారు.

## మంచిర్యాలలో వందే భారత రైలు నిలుపుదల చేయాలి

### చెన్నై సెంట్రల్, భగత్ కి కోటి రైలును సైతం నిలుపుదల చేయాలి

### మంచిర్యాల నుండి తిరుపతికి నూతన రైలు మంజూరు చేయాలి

### బిజెపి ఆధ్వర్యంలో రైల్వే జీఎం కు వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల రైల్వే స్టేషన్లో వందే భారత్ రైలుకు నిలుపుదల చేయాలని, మంచిర్యాల నుండి తిరుపతి కి నూతన రైలు మంజూరు చేయాలని, చెన్నై సెంట్రల్, భగత్ కి కోటి (జోధాపూర్) రైలుకు హాల్టింగ్ ఇవ్వడంతో పాటు హమాలివాడ రైల్వే గేట్ వద్ద ఫుట్ ఓవర్ వంతెన నిర్మించాలని బిజెపి నాయకులు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు రఘునాథ్ వెరబెల్లి, మంచిర్యాల మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్ లు కోరారు. ఈ మేరకు గురువారం సికింద్రాబాద్ రైల్వే నిలయంలో రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంచిర్యాల రైల్వే స్టేషన్ ఎన్ఎస్జి 3 కేటగిరీ లో ఉండి, ఏడాదికి 23 కోట్ల రూపాయల పైగా ఆదాయం, 13 లక్షలకు పైగా ప్రయాణికులు వెళ్తున్నప్పటికీ ఇక్కడ వందే భారత్ రైలు, ఇతర రైళ్లు మాత్రం నిలువడం లేదన్నారు. జిల్లా నుండి అనేక మంది వ్యాపారస్తులు, ప్రజలు నిత్యం ఉత్తర, దక్షిణ భారత దేశం వైపు ప్రయాణం చేస్తుంటారని అయినప్పటికీ ఇక్కడ ప్రధాన రైళ్లకు హాల్టింగ్ లభించడం లేదని తెలిపారు. మంచిర్యాల లో నాగపూర్ - సికింద్రాబాద్ రైలు నిలుపుదల చేస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, రైల్వేకు ఆదాయం సైతం వస్తుందన్నారు. అదేవిధంగా చెన్నై సెంట్రల్ నుండి భగత్ కి కోటి (జోధ్ పూర్) వెళ్లే వీక్లీ రైలు వరంగల్ తర్వాత బల్లార్షా లో హాల్టింగ్ ఉందని, రాజస్థాన్ వెళ్ళే ప్రయాణికుల సౌకర్యం కోసం మంచిర్యాల రైల్వే స్టేషన్ లో రైలుకు హాల్టింగ్ ఇవ్వాలని కోరారు. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల నుండి నిత్యం వేల మంది ప్రజలు తిరుపతి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వెళ్తూ ఉంటారని, అయినప్పటికీ మంచిర్యాల నుండి తిరుపతి కి రైలు లేకపోవడంతో ఇక్కడి ప్రయాణికులు కరీంనగర్, వరంగల్ వెళ్లి రైలు ఎక్కాల్సిన పరిస్థితి ఉందన్నారు. మంచిర్యాల నుండి తిరుపతికి నూతన రైలు ఏర్పాటు చేస్తే రైల్వేకు ఆదాయంతో పాటు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. మంచిర్యాల పట్టణం హమాలివాడ అండర్ బ్రిడ్జి నిర్మాణం అనంతరం రైల్వే గేట్ మూసివేయడంతో నిత్యం టు టౌన్ కు వెళ్లే పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారి సౌకర్యార్థం పాత రైల్వే గేట్ వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో గురువారం 11 వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించినారు.జిల్లా లోని హాజీపూర్ మండలం పడ్తన పెల్లి గ్రామానికి చెందిన చిందం లింగయ్య ,అంకం లచ్చయ్య అను చేనేత కార్మికులకు పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపి,అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ,చేనేత అంటేనే చైతన్యం అని,అలాంటి చేనేత కార్మికులను ప్రభుత్వాలు ఓట్ల కోసం వాడుకుంటున్నారే తప్ప వారి సంక్షేమం కోసం ఆలోచించిన దాఖలాలు లేవు అని ఆరోపించారు. చేనేత అంటే వృత్తి కాదు అని అది మన అస్తిత్వం అని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం వెయ్యి కోట్ల రూపాయల బడ్జెట్ ను విడుదల చేయాలని, చేనేత పై జిఎస్టి రద్దు చేయాలని, జాతీయ చేనేత బోర్డు ను పునరుద్ధరించలని డిమాండ్ చేశారు. పద్మశాలీయులు, చేనేత కార్మికులు రాజకీయాలకు అతీతంగా ఏకం కావాలని పిలుపునిచ్చారు. మేమెంతో మకాంత వాట కొరకు రాజ్యాధికారంలో వాటా కొరకు తెలంగాణ జాతిపిత చేనేత సహకారోద్యమ పితమహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ స్పూర్తితో పోరాడాలని , రాబోయే సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో రాష్ట్రంలో పద్మశాలీయుల సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు , జిల్లా బిసి జేఏసీ నాయకుడు గజెల్లి వెంకటయ్య, పడ్తన పల్లి గ్రామ మాజీ సర్పంచ్ అంకం కృష్ణమూర్తి , పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు అడిచర్ల సాగర్,కె మమత రాణి, సంఘం నాయకులు చెరుకు నారాయణ, చెట్టుపెల్లి లక్ష్మిరాజం,దాసరి మల్లయ్య ,చిందం రాజలింగు,తిరుపతి,లచ్చయ్య లు పాల్గొన్నారు .

## భిక్కనూర్ పోలీస్ స్టేషన్లో బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలం పోలీస్ స్టేషన్లో ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకున్నారు. సీఐ ,సంపత్ కుమార్ ,ఎస్సై ఆంజనేయులకు బ్రహ్మకుమారి జయ, బ్రహ్మకుమారి ,గంగలత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.అన్న తమ్ముల ఆత్మీయతకు గుర్తుగా రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకోవడం త్రేతా యుగం నుంచి వస్తున్న గొప్ప పండుగ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాయణ ,డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (08-08-2025)_times of varha main (13-2).qxd 8/8/2025 6:15 AM Page 7



# జిల్లాకు చేరుకున్న బ్యాలెట్ బాక్సుల టీం

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు గుజరాత్ రాష్ట్రంలోని జాంనగర్ కలెక్టర్, ద్వారక జిల్లా (దేవభూమి) కంబలియా డిప్యూటీ కలెక్టర్ లను కలిసి ఆయా జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులను సేకరించుకుని బృంద సభ్యులు గురువారం జిల్లాకు చేరుకున్నారని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు 970 బ్యాలెట్ బాక్సులతో దాదాపు 3 వేల 200 కిలోమీటర్లు ప్రయాణించి, పోలీసు బందోబస్తుతో బ్యాలెట్ బాక్సులను తీసుకుని వచ్చిన మండల పంచాయతీ అధికారులు అజ్మత్ అలీ, శ్రీపతి బాపు రావు, పంచాయతీ కార్యదర్శి సుమన్, డిపిఎం నరేందర్, పోలీస్ సిబ్బందిని అభినందించారు. బ్యాలెట్ బాక్స్ లను నస్పూర్ లో గల సిఐఎస్ఎఫ్ క్వాటర్లలో భద్రపరచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి షేక్ సల్దార్ అలీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని దండేపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించి, రోగులకు ఆసుపత్రిలో అందిస్తున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు మందుల నిల్వలను అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. కర్ణపేట గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి, పాఠశాలలో తరగతి గదులు, వంటశాల, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని, ఉపాధ్యాయులు విధుల పట్ల సమయపాలన పాటించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి చారించాలని తెలిపారు. లింగాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో అందిస్తున్న ఆహారం నాణ్యత, సదుపాయాల వివరాలు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. గ్రామంలో పర్యటించి పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను పరిశీలించారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి రోజు ఇంటింటి నుండి తడి, పొడి చెత్తలను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. గ్రామంలోని నర్సరీని సందర్శించి, మొక్కల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వనమహోత్సవం కార్యక్రమం కొరకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని, సకాలంలో మొక్కలకు నీటిని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. ధర్మారావుపేట గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని, బిల్లులు త్వరగా మంజూరు చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు ద్వారక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సబ్ కలెక్టర్ తో సమావేశమైన టీఎన్జీవో నేతలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**



టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో గురువారం బెల్లంపల్లి పట్టణంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐఈఎస్ఎస్డి మనోజ్ ను మర్యాద పూర్వకంగా కలిసి, ఆయనతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మనోజ్ ను మొక్కను అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ మాట్లాడుతూ, టిఎన్జీవో లోని ప్రతి ఒక్క ఉద్యోగి మంచిగా పని చేస్తూ, అటు ప్రభుత్వానికి ఇటు ప్రజల దృష్టిలో మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపు రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు సరిత లు పాల్గొన్నారు.

# జేఎన్ టి యూ , రౌలింగ్టన్ యూనివర్సిటీ జర్మనీ ఎంవోయు పై ఆరోపణలు...

### ఉన్నతాధికారులు స్పందించాలి..

### జెఎన్ టి యుహెచ్ విద్యా సంఘాలు...జవ్వాజి దిలీప్

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**




జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలోని వైస్ ఛాన్సలర్ కార్యాలయంలో రోలింగ్టన్ విశ్వవిద్యాలయం, జేఎన్ టియూ విశ్వవిద్యాలయం చేసుకున్న ఎంవోయూపై వస్తున్న ఆరోపణల విషయమై విశ్వ విద్యాలయం ఉన్నతాధికారులు స్పందించాలి, ఆ కోర్సులో జాయిన్ అయిన విద్యార్థులు తల్లిదండ్రులకు సందేహాలను నివృత్తి చేయాలని ఉపకులపతి కిషన్ కుమార్ రెడ్డి, కార్యాలయంలో ఉర్దూ భాషలో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మాట్లాడుతూ అనేకమంది అధ్యాపకులకు సమాజంలోని కొంతమంది పుర ప్రముఖులకు ఒక ఆగింతకుడి మెయిల్ నుండి రోలింగ్టన్ విశ్వవిద్యాలయం నుంచి అనుమతులు లేనట్లుగా జేఎన్ టియూ సరైన విశ్వవిద్యాలయంతో ఎంవోలు చేసుకోలేదు అన్నట్లుగా మెయిల్స్ వచ్చాయి, దాని కారణంగా ఆయా కోర్సులో జాయిన్ అయిన విద్యార్థులు,తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు.ఆయా ఈ మెయిల్స్ విషయంలోనీ విషయం విషయం వాస్తవమా అవాస్తవమా అనే విషయాన్ని ఉన్నతాధికారులు స్పష్టతనివ్వాలి ఒకవేళ ఆయా ఈమెయిల్స్ లో వాస్తవం లేనట్లయితే ఆ ఈ మెయిల్స్ ఎక్కడ నుండి వచ్చాయో ఆయా ఐ పీ అడ్రస్ లను కనుగొని, విశ్వ విద్యాలయం పై తప్పుడు ప్రచారం చేస్తున్నందుకు గాను వారిపై క్రిమినల్ కేసు లను నమోదు చేయాలి.విద్యార్థి నాయకులు జవాజి దిలీప్, అంబటి తేజ, రాహుల్ నాయక్ సాగర్ కర్ణాకర్ రెడ్డి అశోక్ గౌడ్ భాను ప్రకాష్ నాయక్ ఎర్రవల్లి జగన్ తదితరులు పాల్గొన్నారు...

# కేటీఆర్ నివాసం వద్ద బిఆర్ఎస్ నాయకుల ముఖ్య సమావేశం...

### పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణా రావు, కార్పొరేటర్ రోజాదేవి రంగారావు..



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

నంది నగర్ లోని కేటీఆర్ నివాసం వద్ద శేర్లింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఉద్యమ కారులు నాగరాజు, పీ వై రమేష్ చనిపోయినందుకు 2నిమిషాలు మౌనం పాటించి అనంతరం వారు మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేలకోట్ల రూపాయల నిధులతో శేర్లింగంపల్లి నియోజకవర్గం ను అభివృద్ధి చేశామని ఇదే విషయాన్ని నేటికీ ప్రజలు గుర్తుపెట్టుకున్నారని ప్రజల్లో ఉంటూ చేసిన అభివృద్ధిని వివరిస్తూ వారికి ఏదైనా సమస్య ఉన్నా కూడా పరిష్కరించే దిశగా నాయకులు కార్యకర్తలు ముందుకు వెళ్లాలని. పార్టీ ఎప్పుడూ కార్యకర్తలకు అండగానే ఉంటుందని అన్నారు ఆనాడు కేసీఆర్ చేసిన అభివృద్ధి తప్ప నేడు ఒక్క మంచి పని కూడా జరగలేదని కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ మంచినీటితో ప్రజలు మౌలిక సదుపాయాలు అందక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తు చేశారు. తిరిగి మళ్లీ బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మళ్లీ పూర్వ వైభవం తీసుకొద్దామని తొందర్లోనే నియోజకవర్గం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయమని మేము కూడా వస్తామని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు మాధవరం రోజాదేవి రంగారావు, వీణవరం సింధు ఆదర్శరెడ్డి, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, రంగారావు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రవి యాదవ్, హరీష్ రావు,బద్రయ్య , మల్లా రెడ్డి సతీష్ రావు శ్రీనివాస్ గౌడ్ బాబూమియా శ్రీకాంత్ ముదిరాజ్ పురుషోత్తం యాదవ్ రోజా రామకృష్ణ కిరణ్ యాదవ్ శ్రీనివాస్ శ్రీకాంత్ వెంకటేష్ యాదవ్ సుబ్బరాజు సంజీవ రెడ్డి అల్లావుద్దీన్ పటేల్ రాములు తదితరులు పాలుగొన్నారు..

# ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ రిజర్వేషన్ ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:**



దేశ రాజధాని ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన బీసీ 42 శాతం అమలు ధర్నాలో గురువారం నాడు తెలంగాణ అగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాల్ రాజ్ తో కలిసి పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పుప్పాల శంకర్ , కొట్టం మనోహర్ , పవన్ జిల్లా యువజన అధ్యక్షులు మధుసూదన్ , ప్రదీప్ పటేల్ , వీరేశం , మన్సూర్ , రాజు , దత్తు , సాయిలు , ధన్ రాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### ఏరియా జీఎం జి దేవేందర్



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించని ఆగస్టు 15న సింగరేణి ఆధ్వర్యంలో ఏరియాలో నిర్వహించు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఘనంగా నిర్వహించాలని ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. గురువారం ఏరియాలోని ఏరియా జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గురించి సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఏరియా జిఎం కార్యాలయం నిర్వహించు వేడుకలకు సంబంధించిన పనులను సంబంధిత అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని, ఎలాంటి లోటు పాటులు లేకుండా కార్యక్రమాలు ఘనంగా జరిగేలా చూడాలని సూచించారు. వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు సన్మానాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు అధికారులు, ఉద్యోగులు యూనియన్ నాయకులు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సివిల్ డిజిఎం రాము, వర్క్ షాప్ డిజిఎం దూప్ సింగ్, ఐఈడీ ఎస్ఈ కిరణ్ కుమార్, ఏరియా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘంగా ఏఐటియుసి విఫలం

### సమస్యల పరిష్కారానికై ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నిరసన



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

సింగరేణి కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ కార్మిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని, అందుకే ఐఎన్టియుసి ఆ బాధ్యతలు తీసుకుందని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) మందమర్రి బ్రాంచ్ ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని సింగరేణి మందమర్రి ఏరియాలోని అన్ని గనులు,విభాగాల్లో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి,నిరసన తెలిపి,అనంతరం సింగరేణి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఏరియాలోని కాసీపేట 1 గనిపై యూనియన్ గని పిట్ కార్యదర్శి సోగాల కన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య ముఖ్యఅతిథిగా హాజరై, ఆందోళన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం గని మేనేజర్ సతీష్ కు వినతిపత్రం అందజేశారు.దేవి భూమయ్య మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టియుసి చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేస్తుందని గుర్తు చేశారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, జూలై 31 జరిగిన మెడికల్ బోర్డులో కార్మికులు అన్యాయం జరిగిందని, వెంటనే ఆ బోర్డును రద్దుచేసి, మరల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ లో అన్ ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్ మెన్స్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలన్నారు. కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులకు చెల్లిస్తున్నట్లుగా పెర్క్ పై ఐటి కార్మికుల తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలలుగా జరగలేదని, ప్రమాదాలు నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ గత ఆర్థిక సంవత్సరం 2024-25లో సింగరేణికి వచ్చిన లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరారు.మారు పేర్ల సమస్యను పరిష్కరించి, కార్మికులకు న్యాయం చేయాలన్నారు. వివిధ కారణాలతో ఉద్యోగాల కోల్పోయిన డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం కల్పించాలని తెలిపారు. విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్లో ఉన్నాయని, దీంతో కార్మికుల తీవ్ర మనోసిక వేదన గురవుతున్నారని మెగా లోక్ అదాలత్ ఏర్పాటుచేసి, ఈ కేసులను ఒకేసారి పరిష్కరించలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం ఇదే స్ఫూర్తితో యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు 14న జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ కేంద్ర కమిటీ ప్రచార కార్యదర్శి బన్న లక్ష్మణ్ దాస్, ఏరియా కార్యదర్శి ఈదునూరి బాబు, నాయకులు ఎరవల్లి శంకర్, సీద్రాల రాజన్న, రాజకుమార్, గొర్ల శ్రీనివాస్, కనుకుంట్ల దినేష్, తిరుపతి, ప్రవీణ్, లింగయ్య, జనార్ధన్, రోహిత్, సంపత్, రాజ్ కుమార్ లు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా మనోజ్ బ్యాధతల స్వీకరణ



**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

జిల్లాలోని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ గా ఐఈఎస్ఎస్ డి మనోజ్ ఐఎఎస్ (2023) గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాద పూర్వకంగా కలిసి, మొక్కను అందజేశారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శుక్రవారం,
08-08-2025


# కార్మిక సమస్యల పరిష్కారంలో ఏఐటియుసి గుర్తింపు సంఘంగా విఫలం

## సమస్యల పరిష్కారానికి ఐఎన్టియుసి కృషి

## ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికులు అనేక సమస్యలతో సతమత మవుతున్నారని, గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ కార్మిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని, అందుకే ఐఎన్టియుసి ఆ బాధ్యతలు తీసుకుందని సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా ఐఎన్టియుసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా గురువారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన తెలిపి, అనంతరం సింగరేణి అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఏరియాలోని కేకే 5 గని యూనియన్ గని పిట్ కార్యదర్శి భీమారపు సదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమానికి యూనియన్ కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరై, ఆందోళన కార్యక్రమంలో పాల్గొని, అనంతరం గని మేనేజర్ శంభునాథ్ పాండే కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఏరియా స్టోర్స్ లో యూనియన్ స్టోర్స్ పిట్ కార్యదర్శి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి, అనంతరం స్టోర్స్ ఇంచార్జ్ శశిధర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టియుసి చిత్తశుద్ధితో నిరంతరం కృషి చేస్తుందని గుర్తు చేశారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ ను మార్చాలని, జూలై 31 జరిగిన మెడికల్ బోర్డులో కార్మికులు అన్యాయం జరిగిందని, వెంటనే ఆ బోర్డును రద్దుచేసి, మరల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ లో అన్



ఫిట్ అయిన మైనింగ్ స్టాప్, ట్రేడ్ మెన్స్, ఈపి ఆపరేటర్లకు సర్ఫేస్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలన్నారు. కార్మికుల చిరకాల స్వప్నమైన సొంతింటి కలను నిజం చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులకు చెల్లిస్తున్నట్లుగా పెర్క్ పై ఐటి కార్మికుల తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో నూతన గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరారు. సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు గత 18 నెలలుగా జరగలేదని, ప్రమాదాలు నివారణకై వెంటనే సేఫ్టీ ట్రైపాడ్ సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఏరియాలో చాలా క్వార్టర్లు శిథిలావస్థకు చేరినందున వెంటనే నూతన క్వార్టర్లు నిర్మించడానికి చర్యలు తీసుకోవాలనన్నారు. నూతన బదిలీ విధానంతో కార్మికులకు తీవ్రంగా నష్టపోతున్నారని వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మెరుగైన క్యాడర్ స్కీం విధానాన్ని ప్రవేశపెట్టి, నూతన పదోన్నతి పాలసీని తీసుకురావాలని కోరారు. ఏరియా ఆసుపత్రిలో నాణ్యమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రిఫరల్ సిస్టం మార్చాలన్నారు. గని ప్రమాదాలకు గురైనప్పుడు యాక్సిడెంట్ గురైన కార్మికుని ముందుగా డిస్పెన్సరి కి తీసుకువెళ్లడం, తర్వాత ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లడం, అతర్వాత రిఫరల్ చేయడం వల్ల చాలా సమయం వృధా అయ్యి, విలువైన ప్రాణాలు కోల్పోతున్నందున ప్రమాదం జరిగిన వెంటనే ఏరియా ఆసుపత్రి నుండే రిఫరల్ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ గత ఆర్థిక సంవత్సరం 2024-25లో



సింగరేణికి వచ్చిన లాభాల నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటాను వెంటనే ప్రకటించాలని కోరారు. అదే విధంగా మారు పేర్ల సమస్యను పరిష్కరించి, కార్మికులకు న్యాయం చేయాలన్నారు. వివిధ కారణాలతో ఉద్యోగాల కోల్పోయిన డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం కల్పించాలని తెలిపారు. విజిలెన్స్ విభాగంలో దాదాపు 3700 కేసులు పెండింగ్లో ఉన్నాయని, దీంతో కార్మికుల తీవ్ర మనోసిక వేదన గురవుతున్నారని మెగా లోక్ అదాలత్ ఏర్పాటుచేసి, ఈ కేసులను ఒకేసారి పరిష్కరించలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికుల ప్రత్యేక అవసరాల దృష్ట్యా అన్ని గనులు, విభాగాల్లో ప్రత్యేక టాయిలెట్లు, రెస్టు రూమ్ లు, ఇతర సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్మిక సమస్యల పరిష్కారానికి కార్మిక వర్గం ఇదే స్ఫూర్తితో యూనియన్ ఆధ్వర్యంలో ఆగస్టు 14న జిఎం కార్యాలయం ఎదుట నిర్వహించు ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు హనుమండ్ల రాజేంద్రప్రసాద్, కృష్ణమోహన్, రణవేణ రాజు, కల్పన, నాగరాజు, నరేష్, రాజుకుమార్, రాజేందర్, జనార్ధన్, ఐలయ్య, సంపత్ రావు, రమేష్, రాకేష్, సాయి కృష్ణ, నవీన్, నరేందర్, రమేష్ నాయక్, సమ్మయ్య, శ్రావణ్ కుమార్, రాం నారాయణ, బైరి సత్యనారాయణ, రామకృష్ణ, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# సైబరాబాద్ సిపి ఆదేశాల మేరకు ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్ కాపీ..

## ప్రయోగాత్మకంగా బాలానగర్ పిఎస్ లో అమలు...



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

సాధారణంగా ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) కోసం ఫిర్యాదుదారులు పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉండటం మనం చూస్తుంటాం. సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో ప్రయోగాత్మకంగా వయవృద్ధుల ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ నమోదుచేసి పోలీస్ స్టేషన్ నుంచి సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ సరితా పటేల్ రెడ్డి, వినోద్ తో కలిసి నేరుగా ఫిర్యాదుదారులు ఇంటికి గురు వారం అందజేశారు. ఆశ్చర్యపోయిన ఫిర్యాదుదారులు, గమనించిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సైబరాబాద్ సిపికి, బాలానగర్ సీఐ నర్సింహా రాజుకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కాపీ కోసం అనేకసార్లు చక్కర్లు కొట్టాల్సిన లేకుండా చూసేందుకు వయ వృద్ధుల, వికలాంగులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారి ఇళ్లకు వెళ్లి అందిస్తే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతేకాక సున్నితమైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్లు మఫ్టీలో ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేస్తామని వివరించారు. హా

# అంటువ్యాధులు ప్రబలకుండా వర్షాకాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం...

## పాల్గొన్న పి ఏ సి చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..

## ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి...




టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ పిలుపుమేరకు వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా నిరోధించేందుకు చేపట్టిన వర్షాకాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమానికి (శానిటేషన్ మాన్సూన్ స్పెషల్ డ్రైవ్) శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ, 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గంగాధర్, తో కలిసి ఆల్విన్ కాలనీ డివిజన్ మొత్తం పాదయాత్ర చేస్తూ తనిఖీలు చేసి పారిశుధ్య పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్‌లు, యాంటీ-లార్వా స్ప్రేయింగ్ ఆపరేషన్‌లు, సీజనల్ డిసీజ్ నివారణ అంశాలు క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ నిర్వహించాలని అన్నారు. పారిశుధ్య పనులు, దోమల వృద్ధిని అరికట్టేందుకు డ్రై డే కార్యక్రమాలను ముమ్మరంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎల్లమ్మబండ ప్రధాన రహదారి అయిన ఉషముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు కూడా వేగవంతం చేయాలని అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్ల భద్రత పెంపొందించడంలో భాగంగా రోడ్ సేఫ్టీ డ్రైవ్‌ను కూడా జీహెచ్ఎంసీ నిర్వహిస్తుందని తెలియచేసారు. ప్రజలు కూడా జి.ఎచ్.ఎం.సి సిబ్బందికి సహకరించి చెత్తను వీధుల్లోనూ కాలువలోను వేయకుండా తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. రోగాలు ప్రబలకుండా ముఖ్యంగా పిల్లలు పరిశుభ్రమైన నీరు, ఆహారం తీసుకునే విధంగా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియచేసారు. తడిగా ఉన్న కరెంట్ స్తంబాలలో విద్యుత్ ప్రవహించి షాక్ కొట్టే ప్రమాదం ఉంది కాబట్టి వాటికి దూరంగా ఉండాలని తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు ఇ.ఇ గోవర్ధన్ గౌడ్, ఎ.ఎం.ఒ.ఎచ్ శ్రీనివాస్, ఎ.సి.పి జిషాన్, యూ.బి.డి మేనేజర్ మనోహర్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ దీపాంకర్ పాల్, పి.ఓ రాజశేఖర్, సి.ఓ ముస్తఫా, ఎస్.ఆర్.పి ఎ. నాగేశ్వర నాయక్, డి.ఇ రమేష్, ఇంజినీరింగ్ విభాగం ఎ.ఇ శ్రావణి, ఎంటమాలజి ఎ.ఇ తేజ శ్రీ, ఎంటమాలజి సూపర్వైజర్ డి.నరసింహులు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, యూ.బి.డి సూపర్వైజర్ నాగ రాణి, టి.పి.ఎస్ మధు, ఎన్.ఎ.సి విశ్వనాథ్, జి.ఎచ్.ఎం.సి విభాగాల సిబ్బంది, నాయకులు జిల్లా గణేష్, కృష్ణారావు, కట్టా శ్రీనివాస్, బి.వెంకటేష్ గౌడ్, చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్, లింగం, సుధాకర్, సత్తయ్య, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా జేఎన్ టి యూహెచ్ లో జాతీయ హ్యాండ్లూమ్ దినోత్సవ వేడుకలు...

## భారతీయ చేనేత వారసత్వానికి

## మద్దతుగా విశేష స్పందన...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్ (జేఎన్ టియూహెచ్) లో జాతీయ హ్యాండ్లూమ్ దినోత్సవాన్ని 2025 ఆగస్టు 7న ఘనంగా నిర్వహించారు. భారతీయ చేనేత కళకు గౌరవం ఇవ్వడంతో పాటు, చేనేత కార్మికుల కృషిని గుర్తించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు..అడ్మినిస్ట్రేటివ్ భవన ప్రాంగణంలో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి అధ్యక్షత వహించగా, విశ్వవిద్యాలయ రెక్టర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో, కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శోభారాణి సమన్వయంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ "ఖాదీ దుస్తులు ధరించడం ఒక ఆచారం మాత్రమే కాకుండా, అది మన దేశీయ చేనేత కార్మి కుల జీవనోపాధిని ఆదుకోవడంలో మన పాత్రను సూచి



స్తుంది. 'వోకల్ ఫర్ లోకల్' అనే భావనను నిజంగా ఆచరణలోకి తేవాలంటే, మనం స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి. అందుకే ప్రతి శనివారాన్ని 'హ్యాండ్లూమ్ డే'గా పాటిస్తూ, ఖాదీ దుస్తులు ధరించాలని విశ్వవిద్యాలయం సిబ్బందికి సూచించారు. మహాత్మా గాంధీ ప్రసిద్ధి వాక్యం ప్రతిధ్వనించింది "చేనేత కార్మికుడి చేతిలోనే దేశ బలం ఉంది. ప్రధానమంత్రి సందేశాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు "చేనేత భారత వైవిధ్యాన్ని, వేలాది మంది కార్మి కుల నైపుణ్యాన్ని ప్రతిబింబి స్తుంది. మనం స్థానిక వనరులను ఆదరించాలి, స్థానికంగా మద్దతు పలకాలి."విశ్వవిద్యాలయ సిబ్బంది అందరూ చేనేత వస్త్రాలు ధరించి పాల్గొనడం ద్వారా చేనేత సముదాయాల పట్ల మద్దతును వ్యక్తీకరించారు. మన సంస్కృతిపై గల గౌరవాన్ని, దేశీయ కళల పట్ల ఉన్న భక్తిని ప్రతిబింబించింది. విజయవంతం గా ముగిసింది. భారతీయ చేనేత రంగాన్ని సంరక్షించేందుకు, అభివృద్ధి పరచేందుకు, మద్దతు ఇవ్వడానికి, విశ్వవిద్యాలయం ముందుంటుంది...

# ఘనంగా వృక్ష బంధన్ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని గురువారం వృక్ష బంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీని ముఖ్య ఉద్దేశ్యం జీవకోటి మనుగడకు అత్యంత ఆవశ్యకమైన వృక్షాల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయడమే. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పర్యావరణానికి హాని కలిగించని పదార్థాలతో స్వయంగా రాఖీలు తయారు చేశారు. వాటిపై "నేను నీకు రక్షా, నువ్వు నాకు రక్షా, మనం ప్రకృతికి రక్ష" వంటి నినాదాలను రాసి వృక్షాలకు కట్టారు. ఈ సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ, అడవులు భూమికి ఊపిరితిత్తుల వంటివని, వాటిని కాపాడినప్పుడే జీవరాశులు మనుగడ సాగిస్తాయని చెప్పారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. వృక్ష బంధన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విద్యార్థులను, సైన్స్ ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయుడు రాజపండిత్, ఇతర ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్, వనజ, శ్రీదేవి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యపై స్పందించిన అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న దళిత, గిరిజనుల భూ సమస్యపై అధికారులు ఎట్టకేలకు స్పందించారు. సీపీఎం చొరవతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం, 15 రోజుల్లోగా వివాదాస్పద భూమిని సర్వే చేసి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో స్థానిక దళిత, గిరిజన కుటుంబాలలో ఆశలు చిగురించాయి. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతి రామ్ నాయక్ నేతృత్వంలోని బృందం, ఈ తీవ్రమైన భూ సమస్యను జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, ఎల్లారెడ్డి ఆర్డీఓకు విచారణకు ఆదేశించారు. ఆదేశాలు అందుకున్న గంటల వ్యవధిలోనే, గురువారం నాడు ఎల్లారెడ్డి ఆర్డీఓ, తహసీల్దార్ రేణుక చౌహాన్‌తో కూడిన బృందం వివాదాస్పద భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించరు. సంవత్సరాలుగా భూస్వాముల చేతిలో నలిగిపోతున్న తమకు న్యాయం చేసేందుకు అధికారులు నేరుగా తమ వద్దకు రావడం చూసి దళిత, గిరిజనులు భావోద్వేగానికి గురయ్యారు. "ఇలాంటి అధికారులను మేము ఇప్పుడే చూస్తున్నాం. మాకు త్వరలోనే న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగింది," అని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోతి రామ్ నాయక్ మాట్లాడుతూ, "అధికారులు స్పందించడం శుభపరిణామం. కానీ కేవలం సర్వేతో సరిపెట్టకుండా, నెల రోజుల్లోగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి. భూస్వాముల పీడ నుండి దళిత, గిరిజనులకు విముక్తి కలిగించి, చట్టపరంగా వారికి దక్కాల్సిన భూములను అప్పగించాలి," అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ప్రకాష్, దేవి సింగ్, చందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధారిలో భూవివాదం సితాయిపల్లిలో ఆర్డీవో పరిశీలన

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలంలోని సితాయిపల్లి గ్రామంలో బుధవారం అటవీ అధికారులు, రైతుల మధ్య జరిగిన భూవివాదంపై గురువారం రోజున ఆర్డీవో పార్థ సింహ రెడ్డి స్పందించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆయన తహసీల్దార్ రేణుక చౌహన్, అటవీ శాఖ అధికారులతో కలిసి గ్రామానికి చేరుకుని, వివాదాస్పద భూమిని పరిశీలించారు. బుధవారం జరిగిన గొడవ తరువాత అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించారు. భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి, ఇరువర్గాల వాదనలను విన్న తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# తిప్పారం తాండలో ఘనంగా తల్లిపాల వారోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని తిప్పారం తాండ గ్రామపంచాయతీ అంగన్వాడీ కేంద్రంలో గురువారం నాడు "తల్లిపాల వారోత్సవం" ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్ శారద మాట్లాడుతూ, పుట్టినప్పటి నుండి మొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆమె చెప్పారు. శిశువు ఆరోగ్యంగా, సంపూర్ణంగా ఎదగడానికి తల్లిపాలు అమృతంలా పనిచేస్తాయని ఆమె పేర్కొన్నారు. ఆరు నెలల తర్వాత, తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం కూడా అందించాలని సూచించారు. తల్లిపాలు శిశువులో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయి. చనుబాలు ఇవ్వడం వల్ల తల్లి మరియు బిడ్డ మధ్య అనుబంధం బలపడుతుంది. శిశువు పెరుగుదలకు అవసరమైన అన్ని పోషకాలు తల్లిపాలలో లభిస్తాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సింధు, పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ బిషన్ నాయక్, తల్లులు, గ్రామస్తులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ఫేక్ లింకులతో జాగ్రత్తగా ఉండండి

## గాంధారి ఎస్సై ఆంజనేయులు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



సైబర్ నేరగాళ్లు 'రాఖీ గిఫ్ట్' పేరుతో లింకులు పంపి ప్రజలను మోసం చేస్తున్నారని గాంధారి ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనుమానాస్పద లింకులను అస్సలు తెరవకూడదని ప్రజలకు సూచించారు. మొబైల్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలని, మోసాలకు గురి కాకుండా జాగ్రత్త వహించాలని ఆయన కోరారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

# తెలంగాణకు జీవిత కాలం సేవలందించిన మహనీయుడు ప్రొ. జయశంకర్

- నిరుద్యోగులను విస్మరించిన మంత్రి వివేక్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి
- ఎమ్మెల్సీ, కవి దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్
- పట్టణంలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడానికి ప్రొఫెసర్ జయశంకర్ దిశా నిర్దేశాలు చేస్తూ, తెలంగాణ ఆవిర్భావానికి, రాష్ట్ర అభివృద్ధికి తన జీవితకాలం సేవలు అందించారని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, కవి దేశపతి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ లు తెలిపారు. గురువారం పట్టణంలోని పాత బస్టాండ్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహా విష్కరణ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై, విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, కవి దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో తన వంతు పాత్ర పోషించి, ప్రజా చైతన్యానికి విశేష కృషి చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ తెలంగాణ ప్రజల గుండెల్లో సదా స్మరణీయుడని తెలిపారు. చిన్నతనం నుండి ప్రశ్నించడం అలవాటుగా చేసుకుని, తెలంగాణ ప్రజల హక్కులను కాపాడేందుకు, నీరు, నిధులు, నియామకాలలో అసమతలు తొలగించేందుకు, ప్రజలను చైతన్య పరిచేందుకు పుస్తకాలు రచించారని, తన రచనలతో గ్రామ గ్రామాన తెలంగాణ వాదాన్ని తీసుకెళ్లడంలో ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడుతూ, బిఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి వివేక్ ప్రారంభోత్సవాలు చేస్తూ, అభివృద్ధి పనులు చేస్తున్నామని చాటింపు వేసుకుంటు న్నారని ఆరోపించారు. నిరుపేదలకు దక్కాల్సిన ఇందిరమ్మ ఇళ్ళను కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుటుంబ సభ్యులకు, కమీషన్ ఇచ్చిన వారికి కేటాయిస్తున్నారన్నారు. సింగరేణి కార్మికుల కుటుంబాలను కాపాడాలని కారుణ్య నియామకాలు తిరిగి కేసీఆర్ ప్రభుత్వం తీసుకువస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంలో డబ్బులు చెల్లించిన వారిని అన్ఫిట్ చేస్తూ, ఉద్యోగాలు ఇస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఎన్నికల సమయంలో 45,000 ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి, అధికారం చేపట్టిన తర్వాత నిరుద్యోగులను విస్మరించి, తన కుమారునికి ఎంపీ కొలువు, అన్న కు ఎమ్మెల్యే కొలువు, తనకు మంత్రి ఉద్యోగాలు సంపాదించారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, 1995లో ఐపీఎస్ సెలెక్ట్ అయ్యి డిఎస్పి హోదాలో తొలిసారిగా బెల్లంపల్లి, మందమర్రి ఏరియాలో విధులు నిర్వహించానని గుర్తు చేశారు. నక్సల్స్ ప్రభావిత ప్రాంతంగా ఉన్న కోల్ బెల్ట్ ఏరియాలోని కుటుంబాలతో తనకు విడదీయలేని బంధం ఉందని తెలిపారు. నూతనంగా విధులు చేపట్టిన తనకు ఈ ప్రాంతంలోని సీఐ, ఎస్ఐ ల నుండి విధులు ఎలా నిర్వహించాలో నేర్చుకున్నానన్నారు. కేసీఆర్ కు నమ్మిన బంటుగా ఉంటూ, చెన్నూరు నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి, అభివృద్ధి చేసిన ఘనత బాల్క సుమన్ సొంతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్, టిబిజికేఎస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకులంలో వైద్య పరీక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త, భిక్కనూర్



భిక్కనూరు మండల కేంద్రంలోని సిద్ధ రామేశ్వర నగర్ పరిధిలో గల తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, హేమిమా, ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం జరిపారు.ఇందులో భాగంగా 20 మంది అనుమానిత పిల్లలను పరీక్షలు చేశారు. వీరిలో ఐదు మందికి మలేరియా ,డెంగ్యూ ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించారు.అందరికీ నెగటివ్ వచ్చిందని, ముగ్గురు పిల్లలు జ్వరము, గొంతు నొప్పి, నలుగురు చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న వారికి మందులను ఇచ్చారు. విద్యార్థులకు పరిశుభ్రతను గురించిన అవగాహనను కల్పిస్తూ, చేతుల పరిశుభ్రతను గురించి వివరించారు.వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా విద్యార్థులు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. భోజన సమయంలో పరిశుభ్రత అనేది చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్, రఘు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. డాక్టర్ ,సాధన, వైద్య విస్తరణాధికారి ,వెంకటరమణ వసతి గృహంలోని ప్రతి ఒక్క గదిని, పరిసరాలను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. పరిసరాలలో నీటి గుంతలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి రాజమణి, ఏఎన్ఎం,యాదమ్మ, రాధిక,ఆశా కార్యకర్త నీలిమ, వైస్ ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు , ఆరోగ్య పరిరక్షణ అధికారి రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరద ప్రభావానికి గురైన...

## అమృతనగర్ తండావాసులను పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణా రావు...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ఇటీవల వరద ప్రభావానికి గురైన అమృత నగర్ తండావాసులు ఆశ్రయం పొందుతున్న కేపిహెచ్ బి లోని మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లి పరామర్శించి ఏదైతే కలెక్టర్ డీసీ కి, సంబంధిత రెవెన్యూ అధికారులకు అమృత నగర్ తండా లోని ఎవరైతే ఇబ్బంది పడుతున్నారో వారిని పరిశీలించి ఒక నివేదిక ఇమ్మనడం జరిగిందని దీనికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలెక్టర్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ త్వరితగతిన నిరుపేదలను ఆదుకునేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అందరూ కూడా ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు.....

# నేను నీకు రక్షా, నాకు నీవు రక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్



బిక్కనూర్ మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో రక్షాబంధనం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల లోని పిల్లలందరూ ఒక వద్దకు చేరి రక్షాబంధన్ కార్యక్రమాన్ని చూడముచ్చటగా జరుపుకున్నారు. కరస్పాండెంట్ బండి సుధాకర్, మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి విశిష్టతను వివరిస్తూ పిల్లలకు అర్థమయ్యే రీతిలో ఒక కథ రూపంలో వివరించి తెలియజేశారు. ద్రౌపది శ్రీకృష్ణుల అన్నా చెల్లెల అనుబంధం గురించి అత్యంత గొప్పగా ఇతిహాసాన్ని పిల్లలకు తెలియజేశాడు. శ్రీకృష్ణుడు శిశుపాలుడుని శిక్షించే క్రమంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగించిన తర్వాత శ్రీకృష్ణుని చూపుడు వేలుకు రక్తం ధారగా కారుతుంది అది గమనించిన ద్రౌపది తన పట్టు చీరను చింపి శ్రీ కృష్ణుల వారికి కట్టు కట్టిందట. దానికి కృతజ్ఞతగా ఎల్లవేళలా అండగా ఉంటానని శ్రీకృష్ణుడు ద్రౌపదికి హామీ ఇస్తారని అందుకు ప్రతిగా దుశ్శాసనుడి దురాగతం నుండి ఆమెను కాపాడుతాడని పిల్లలందరికీ వివరించి తెలియజేశారు. ఈ పండుగను కొన్ని కొన్ని ప్రాంతాలలో ఒక్కోరకంగా పిలుస్తారని ఒక ప్రాంతంలో శ్రావణ పౌర్ణమి అని జంధ్యాల పౌర్ణమి అని కూడా పిలుస్తుంటారని తెలియజేశారు. రాఖీ అనగా రక్షణ బంధం అని ఇది అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు జరుపుకునే మహోత్తరమైన పండుగ కాబట్టి ఈ పండుగ రోజు చెల్లి తన అన్నయ్యకు రాఖీ కడుతూ మహోన్నత శిఖరాలను అధిగమించాలని కోరుకుంటూ తన శ్రేయస్సును కాంక్షిస్తూ రాఖీ కట్టడం సాంప్రదాయం అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రిన్సిపల్ లింగాల శ్రీకాంత్ గౌడ్, సీనియర్ టీచర్స్ మోహన్ గౌడ్, రవి ,బాబు, వసంతి ,కల్పన ,భాస్కర్ సర్దార్



,శైలజ,విద్యార్థులు ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# నౌసిరం తాండలో ఉచిత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి





గాంధారి మండలంలోని నౌసిరం తాండ గ్రామంలో గురువారం నాడు రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం ఆర్ బి ఎస్ కె ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో, డాక్టర్ మహమ్మద్ ఇస్తియానాథ్ అతని బృందం గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్ట్ ఎల్లేశం, ఆర్ బి ఎస్ కె బృందం, ఉత్నూర్ ఎం ల్ హెచ్ పి ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్ /కామారెడ్డి





కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని చేనేత కార్మికులని సన్మానించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ,ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నేతన్నలను కాపాడుకోవాలంటే వారు నేస్తున్న దుస్తులను ప్రతి ఒక్కరూ తీసు కునే విధంగా అవగాహన కల్పించాలని, ప్రస్తుత సమాజంలో అందరం కూడా వారు నేసిన దుస్తువులనే తీసుకోవాలని, అలాగే సమాజంలో నేతన్నలని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలనిఅందులో భాగంగా నలుగురిని దాసరి నారాయణ, బండారి గంగాధర్, ఇప్పకాయల గంగారాం,బాల నర్సును సన్మానించడం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు చాట్ల రాజేశ్వర్, రోటరీ క్లబ్ అధ్యక్షులు శంకర్, చేనేత జిల్లా అధ్యక్షులు సబ్బాని ధర్మపురి ,రోటరీ జనరల్ సెక్రెటరీ, రాష్ట్ర చేనేత ఐక్య వేదిక ఉపాధ్యక్షులు సబ్బని కృష్ణ హరి, జిల్లా సెక్రెటరీ భుస వెంకట స్వామి, ట్రెసరర్ సాప నర్సింలు రోటరీ సభ్యులు కసప వెంకటేశం తదితరులు పాల్గొన్నారు

# 27న గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన..

## సెప్టెంబర్ 5న కొత్త బాన్సువాడ, 6న పాత బాన్సువాడలో నిమజ్జన ఉత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఆగస్టు 27న గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి సెప్టెంబర్ 5వ తేదీన కొత్త బాన్సువాడలో సెప్టెంబర్ ఆరవ తేదీన పాత బాన్సువాడలో గణేష్ విగ్రహాల నిమజ్జనం మహోత్సవాలు నిర్వహించాలని బాన్సువాడ గ్రామ పెద్దలు గురువారం నాడు చావడి ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నిర్ణయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు గ్రామ పెద్దలు సూచించిన నిర్ణయాలను గౌరవించి ,దానికి అనుకూలంగా నడుచుకుంటూ ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు జపాల చంద్ర శేఖర్ శర్మ తోపాటు గ్రామ పెద్దలు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, మాసాని శ్రీనివాస్ రెడ్డి, కులకర్ణి లక్ష్మీకాంతరావు, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ ,మాసాని శేఖర్ రెడ్డి, నార్ల రవీందర్ గుప్తా, గదు మల లింగమేశ్వర్, మోచి గణేష్, ఉప్పరి లింగం తోపాటు బాన్సువాడ సిఐతో పాటు అన్ని మండపాల నిర్వాహకులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

# కౌసల్య దేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణపతి షెడ్ నిర్మాణం

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండల కేంద్రంలోని పాత హరిజనవాడలో ,కౌసల్యాదేవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జ్ఞాన ప్రకాష్ రెడ్డి ,ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్లో 30 ఫీట్ల గణపతి షెడ్డు నిర్మించడం జరిగింది. దీనికి కాలనీవాసులందరూ జ్ఞాన ప్రకాష్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ.. .ఇంకెన్నో మంచి కార్యక్రమా లు చేపడుతూ, పదిమందికి ఆదర్శ ప్రాయుడుగా నిలుస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.



# జాతీయ నులి పురుగుల దినోత్సవం విజయవంతం కొరకు ప్రత్యేక సమావేశం..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

జాతీయ నులి పురుగుల దినోత్సవం విజయవంతం చేయాలని సూచిస్తూ గురువారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆరోగ్య శాఖ సిబ్బందికి హనుమాజీపేట్ పి హెచ్ సి వైద్యులు డాక్టర్ ఇమ్రాన్ పలు సూచనలు, సలహాలు, అందించారు. ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు, ప్రత్యేక శ్రద్ధ వహించి జాతీయ నులి పురుగుల దినోత్సవం లో భాగస్వాములై విజయవంతానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పాపమ్మ, లక్ష్మి తో పాటు స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి, ఆశ వర్కర్లు, ప్రభుత్వ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు, తదితరులు, పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాన్ని సందర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన పోలీసు బృందం ప్రతినిధులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలం చింతకుంట గ్రామంలో నిర్వహిస్తున్న అనాథ వృద్ధుల ఆశ్రమాన్ని గురువారం నాడు నిజాంబాద్ జిల్లా కేంద్రం పోలీస్ బృందం వందమంది ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు వృద్ధుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, వారికి ఉచితంగా పండ్ల పంపిణీ చేపట్టారు. అనంతరం వారికి భోజన సౌకర్యార్థం పదివేల రూపాయలు నగదును నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వాహకుడు చింతకుంట మోహన్ కానిస్టేబుల్ నిజామాబాద్ పోలీస్ బృందానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు, అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పోలీస్ బృందం ప్రతినిధులు, అనాథ ఆశ్రమం నిర్వాహకులు, వృద్ధులు, తదితరులు, పాల్గొన్నారు.



**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
08-08-2025


# అలంకారమే కాదు... భక్తే ముఖ్యం!

- వరలక్ష్మీ వ్రతం-శ్రద్ధతో, శాంతంగా జరుపుకుందాం
- నేడే వర లక్షిమి వ్రతం
- కవి లెక్చరర్ వైద్య, ఉమాశేషారావు

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

"లక్ష్మి అంటే కేవలం డబ్బు కాదు... ఆరోగ్యం, ఐశ్వర్యం, సంతానం, సౌభాగ్యం, ధాన్యం, ధైర్యం-ఎనిమిది లక్ష్ముల సమాహారమే వరలక్ష్మి" అని కవి, లెక్చరర్ డా. ఉమాశేషారావు తెలిపారు. నేటి శ్రావణ మాసపు రెండో శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు.

### వరాల లక్ష్మి-కథ వింటే భావోద్వేగం

ఈ వ్రతానికి మూల కథను వివరిస్తూ పార్వతి దేవి భూలోక స్త్రీల కష్టాలను తొలగించే మార్గం గురించి శివుని అడిగితే, ఆయన చెప్పిన ఉపాయమే వరలక్ష్మి వ్రతమని చెప్పారు. మగధదేశంలో చారుమతి అనే సతీ సావిత్రికి లక్ష్మీ దేవి స్వప్నంలో ప్రత్యక్షమై వ్రత నియమాలను వివరించినట్టు పురాణాల్లో పేర్కొంటారు. ఆమె చేసిన వ్రతంతో ఊరి మహిళలందరి జీవితాల్లో మార్పొచ్చిందని, ధనం, ధాన్యం, ఆనందంతో ఊళ్లు నిండిపోయినాయని చెప్తూ, ఆ వ్రతాన్ని ఈ రోజుల్లో కూడా విశ్వాసంతో చేయాలన్నారు.



### వ్రత విధానం-పంచ పల్లవాలతో, తొమ్మిది ముడులతో

వ్రతానికి ముందు రోజు శనిగెలు నానబెట్టి, పసుపు బొట్టుతో వహనాలు ఇచ్చుకోవడం సంప్రదాయం. కలశాన్ని ఆవుపేడతో అలికిన స్థలంలో బియ్యంతో ఏర్పరిచి, మర్రిచిగుళ్లతో కలశాన్ని పూజిస్తారు. తొమ్మిది దారాల తోరగంతో తొమ్మిది ముడులు వేసి, పంచ పుష్పాలతో అలంకరించి ప్రదక్షిణలు చేస్తారు.

### శుభముహూర్తాలు ఇవే:

ఉదయం: 5:48 – 8:14, 9:07 – 10:30
మధ్యాహ్నం: 12:07 – 12:39
సాయంత్రం: 5:52 – 6:17

### ఆలంకారం కన్నా ఆంతర్యం ముఖ్యం

ఈ వ్రతాన్ని ఎలా సొగసుగా చేసామన్నది కాదని, ఎంత భక్తితో చేసామన్నదే ముఖ్యమని డా. ఉమాశేషారావు అన్నారు. లక్ష్మీ విగ్రహం పక్కన ఏనుగు జంటలు, పండ్లు, పూలతో అలంకరించి పూజించిన తర్వాత, పసుపుతో ఆశీర్వచనంగా వహనాలు ఇచ్చుకోవడమూ సంప్రదాయంలో భాగమేనని తెలిపారు.



## కటింగ్ షాపులోనే బెదిరింపులు!

- బయటకు వెళ్లాలంటూ హుకుం జారీ..!
- వెకిల్ చేకింగ్ పేరిట గంటలకు తరబడి నిర్బంధం..!

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



"బయటకు పోరా... నేను ఎవరో తెలుసా?" అంటూ కోటగిరి ఎస్సై సునీల్ బెదిరింపులకు దిగినట్టు బీజేపీ రుద్రూర్ మండలాధ్యక్షుడు ఆలంపాటి హరికృష్ణ ఆరోపించారు. ఇంటింటి బీజేపీ ప్రచారం ముగించుకుని కోటగిరిగ్రామంలోని కటింగ్ షాపుకు వెళ్లిన హరికృష్ణకు అక్కడే కటింగ్ చేయించుకుంటున్న ఎస్సై తాము ఉన్న టేబుల్‌పై కూర్చుండడాన్ని లేవదీసినట్టు పేర్కొన్నారు. "నీకింకెక్కడ కటింగ్? షాపు బంద్ చేయించేస్తా" అంటూ ఎస్సై దురుసుగా ప్రవర్తించాడని వాపోయారు. వాహన తనిఖీల పేరిట షాపు బయటే గంటలపాటు నిలిపివేసి, అన్ని పత్రాలు చూపించినా నంబర్ ప్లేట్ సరిగా లేదంటూ వేధించారని ఆరోపించారు. "కటింగ్ షాపులో జరిగిన విషయాన్ని మనసులో పెట్టుకొని కావాలనే కక్షతత్వంతో వ్యవహరించాడు" అని అన్నారు. బోధన్ ఏసీపీ, రుద్రూర్ సీఐలకూ ఫిర్యాదు చేశానని, ఎస్సైపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన సబ్ కలెక్టర్...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో గురువారం ఎడపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయన కార్యాలయ పనితీరును, ముఖ్యంగా భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా అందిన దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. తహశీల్దార్ దత్తాత్రేయను భూభారతి రెవెన్యూ సదస్సులకు సంబంధించి అందిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మొత్తం 833 దరఖాస్తులు అందినట్లు తహశీల్దార్ వివరించగా, దరఖాస్తు దారులకు రసీదులు అందించారా అని సబ్ కలెక్టర్ ఆరా తీశారు. అందిన అర్జీలను వాటి కేటగిరీల వారీగా పరిశీలించి,కార్యాలయంలోని పలు రికార్డులను కూడాసబ్ కలెక్టర్ తనిఖీ చేసి,అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు.

## బీసీ నాయకుడు కమలాకర్‌కు సీఎం రేవంత్ అభినందన


- కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకి అండదండగా కమలాకర్
- పదేళ్లు టిఆర్ఎస్ పార్టీ కుట్రల్నీ ఎదిరించిన నాయకుడు
- విద్యార్థి ఉద్యమ నాయకుడు నుంచి మంచి గుర్తింపు పొందిన నాయకుడు
- బీసీల ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి
- ముఖ్యమంత్రి చే నేడు కీర్తి పొందిన బీసీ నాయకుడు
- ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా పట్ల కమలాకర్ ని అభినందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.
- పార్టీ కష్ట కాలంలో అండగా ఉన్న వ్యక్తి అని ముఖ్యమంత్రికి వివరించిన డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి






బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీ జంతర్‌మంతర్‌లో జరిగిన మహాధర్నాలో చురుకుగా పాల్గొన్న డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా అభినందించారు. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన నాయకుడిగా గుర్తింపు పొందిన కమలాకర్‌ను ఢిల్లీలోని తన నివాసానికి పిలిపించి సీఎం సత్కరించారు. ఈ సందర్భంగా బీసీల అభివృద్ధికి మరింత కృషి చేయాలని, మహబూబాబాద్ జిల్లాలో బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. డిప్యూటీ స్పీకర్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ సూచన మేరకు మహబూబాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ బీసీ నేతలు మహాధర్నాకు హాజరయ్యారు. కమలాకర్ నాయకత్వం విలక్షణంగా ఉందని, ఆయనే ముఖ్యపాత్ర పోషించారని సీఎం అభినందించారు. "రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడం, బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రతి బీసీ ఓటు కాంగ్రెస్‌కు వెళ్లాలన్నది సీఎం ఆకాంక్ష," అని కమలాకర్ చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై మండిపడ్డ ఆయన, "ఇద్దరూ చేతులు



కలిపి బీసీ రిజర్వేషన్లకు అడ్డు తగులుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 42 శాతం రిజర్వేషన్లు ఖచ్చితంగా అమలు చేస్తాం," అని తెలిపారు.

విద్యార్థి ఉద్యమ నేతగా పుట్టి, పార్టీలో కష్టకాలంలోనూ నిలబడిన నాయకుడిగాలిలి గునిగంటి కమలాకర్‌కి ఈ సందర్భంగా ప్రత్యేక గుర్తింపు లభించింది.

## ఒకే నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు

(మొదటి పేజీ తరువాయి)..




"అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న మా అనుమానం మహారాష్ట్ర ఫలితాలతో నిజమైంది. మెషిన్‌రీడ్ చేయగల ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ఇవ్వకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. కర్నాటకలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 6.5 లక్షల ఓట్లకుగాను లక్ష నకిలీ ఓట్లు సృష్టించారు. అవన్నీ తప్పుడు చిరునామాల్లో ఉన్నాయి. ఇవన్నీ మా పరిశీలనలో తేలాయి" అని చెప్పుకొచ్చారు. "బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ, మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలను విశ్లేషించాం.మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 11,965 డూప్లికేట్ ఓటర్లు, 40,009 నకిలీ, తప్పుడు చిరునామా, 10,452 బల్క్ లేదా సింగిల్ అడ్రస్ ఓటర్లు, 4,132 తప్పుడు ఫోటోలు ఉన్న ఓటర్లు, మరో 33,692 ఓటర్లు ఫారం-6 దుర్వినియోగం చేసినవి ఉన్నాయి మహదేవపురలో మొత్తం1,00,250 ఓట్లు దొంగిలించబడ్డాయి" అని వివరించారు. "ప్రజాస్వామ్య ప్రక్రియను అనుసరించకుండా ఓట్లను దొంగిలిస్తున్నారు. కచ్చితంగా ఎన్నికల కమిషన్ దోషి. ఈసీ విశ్వసనీయతపై అనేక సందేహాలు ఉన్నాయి. దానికి సంబంధించిన అనేక ఆధారాలు మా వద్ద ఉన్నాయి" అని రాహుల్‌గాంధీ స్పష్టంచేశారు. బీజేపీ ఓట్ల దొంగతనం, ఓటర్ల జాబితా అంశాలపై ఈసి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మహారాష్ట్రలో కొన్ని నెలల్లోనే లక్షలాది మంది ఓటర్ల పేర్లు జాబితాలో చేర్చారని, ఇది చాలా ఆందోళనకరమైన విషయమన్నారు. సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్ల సంఖ్య పెరగడం కూడా ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఓట్ల దొంగతనానికి సంబంధించిన సాక్ష్యాలను సేకరించేందుకు ఆరు నెలల సమయం పట్టిందన్నారు.

### ఈసీ సమాధానం చెప్పాలి

ఈ సందర్భంగా ఈసీకి ఆయన పలు ప్రశ్నలు సంధించారు. సాయంత్రం 5 గంటల తరువాత ఓటింగ్ ఎందుకు పెరిగింది ? ఎన్నికల కమిషన్ దీనికి సమాధానం చెప్పాలన్నారు. ఓట్ల దొంగతనానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నలు అడిగిందనీ, ఇప్పటి వరకు దేనికీ సమాధానం ఇవ్వలేదన్నారు. ఈ సందర్భంగా 2024 నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ.. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత, అసెంబ్లీ ఎన్నికలు 'రిగ్గింగ్' అయ్యాయనే మా అనుమానాలు నిజమయ్యాయి అని చెప్పారు.

## ఎర్రవెల్లే కేసీఆర్‌కు చర్లపల్లి

(మొదటి పేజీ తరువాయి)..



"బీసీ బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం తెలపకపోతే పార్టీ స్థాయిలో 42 శాతం రిజర్వేషన్ల అమలుపై చర్చిస్తాం. ఇతర పార్టీల మద్దతుతో ముందుకు సాగేందుకు సిద్ధం" అన్నారు.

### రాహుల్, ఖర్గే మద్దతు ఉంది

రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని తెలిపారు. "ఇందిరాభవన్‌లో నాలుగు గం టలపాటు కులసర్వే వివరాలు విన్నారు. జాతీయ సదస్సులో 'తెలంగాణ మోడల్'ను దేశవ్యాప్తంగా తీసుకెళ్లాం" అని తెలిపారు. జంతర్‌మంతర్ బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి రాహుల్ రాలేదన్న విమర్శలు అర్థరహితం అన్నారు.

## త్వరలో పుతిన్ భారత్ రాక

### ఈ ఏడాది చివరిలో పర్యటించనున్న రష్యా అధ్యక్షుడు

### పర్యటన తేదీలపై కొనసాగుతున్న కసరత్తు

### మాస్కోలో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రకటన

**మాస్కో:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది చివర్లో భారతదేశంలో పర్యటిస్తారు. ప్రస్తుతం తేదీలు ఖరా రు అవుతున్నాయని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ గురువారం ధృవీకరించారు. ప్రస్తుతం దోవల్ మా స్కో పర్యటనలో ఉన్నారు. రష్యా భద్రతా మండలి కార్యద ర్శి సెర్గీ పోయింగుతో చర్చల అనంతరం దోవల్ మాట్లాడుతూ, పుతిన్ భారత సందర్శన పట్ల ఆనందంగా ఉందన్నారు. భారత రష్యా శిఖరాగ్రసమావేశం ద్వైపాక్షిక సంబంధాలను మరింత దృఢతరం చేస్తుందన్నారు. 2020లో రష్యా -ఉక్రేయిన్ వివాదం ప్రారంభమైన తర్వాత పుతిన్ భారతదేశంలో పర్యటించడం ఇదే ప్రథమం కాగలదు. ప్రధాని మోదీ గత సంవత్సరం రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను రెండు సార్లు కలిశారు. నిరుడు జూలై 22న భారత రష్యా శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ మాస్కోకు తొలిసారి వెళ్లారు. మూడో పదవీకాలం ప్రారంభసమయంలో మరో సారి వెళ్లారు. భారతదేశం రష్యానుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకు ట్రంప్ ఆగ్రహం, భారత- అమెరికా సంబంధాల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్ననేపథ్యంలో పుతిన్ పర్యటన కీలక పరిణామం కానున్నది.



**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066